ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 17, సెప్టెంబర్ 2026 16 పేజీలు



16లో...

## ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

కలెక్టర్ దివాకర టిఎస్



# జీరో.. దందా! అడ్డగోలుగా

## జిల్లాలో పెట్రేగిపోతున్న స్టోన్ క్రషర్ యాజమాన్యాలు

అనుమతుల పేరిట అంతా అక్రమమే...

జిల్లా మైనింగ్ అధికారుల అండదండలతోనే అక్రమ వ్యాపారం..

ప్రభుత్వ ఖజానాకు కోట్లలో గండి...

మామూళ్ల మత్తులో మైనింగ్ శాఖ..

సహజ సంపదను కాపాడాల్సిన అధికారులే

కాసుల కక్కుర్తికి దాసోహం...

ఖమ్మం జిల్లా నుంచి యథేచ్ఛగా

భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు తరలింపు

**ఖమ్మం క్రైమ్, (ప్రభాతవార్త) :** ఖమ్మం జిల్లాలో మైనింగ్ అధికారుల అలసత్వంతో స్టోన్ క్రషర్ వ్యాపారుల సామ్రాజ్యం విచ్చలవిడిగా విస్తరిస్తోంది. ఖమ్మం జిల్లా లోని సహజ సంపదను గుట్టుచప్పుడు కాకుండా అధికారుల అండదండతో భద్రాద్రి కొత్తగూడెంకి యథే చ్ఛగా తరలిస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. జిల్లాలో అనధికారికంగా నిర్వహించ బడుతున్న స్టోన్ క్రషర్ సామ్రాజ్యం గుట్టలను పిండి చేస్తున్నా పట్టించుకునే నాథుడు లేక భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. జిల్లాలో నిర్వహించ బడుతున్న స్టోన్ క్రషర్ యాజమాన్యాలు ప్రభుత్వ భూములను గుట్టలను లీజుల పేరుతో కాగితాలకే పరిమితం చేసి తమ ఇష్టారాజ్యంగా ఎకరాలకు ఎకరాలు గుట్టలను తోలుస్తున్న సంబంధిత మైనింగ్ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఇదంతా అక్రమంగా వ్యాపారం నిర్వహి స్తున్న క్రషర్ యాజమాన్యాలు ముట్ట చెప్పే ముడుపుల కారణంగానే అధికారులు నోరు మెదపట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

2వ పేజీలో...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తరలుతున్న సహజ సంపద ఖమ్మం జిల్లాలో జీరో దందా చేపడుతున్న స్టోన్ క్రషర్ యాజమాన్యాలు ఒక అడుగు ముందుకేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తరలించకపోవడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం జిల్లాలో అనధికారికంగా నిర్వహించుకుంటూ సంబంధిత కంకర ఇతర ఉత్పత్తులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తరలించడంతో



# ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంలో అవినీతి దందా!



ఏజెంట్లతో అక్రమాలు

ప్రశ్నిస్తే బెదిరింపులు

ఏసీబీ దాడులు జరిగినా మారని తీరు

ఆర్టీఏ అధికారుల తీరు వివాదాస్పదం

2వ పేజీలో...

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త :** ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం... పేద, మధ్యతరగతి వాహనదారులకు కొరకరాని కొయ్యగా మారింది. ప్రభుత్వ ఫీజు రూ.500 అయితే, బయట ఏజెంట్ల ద్వారా రూ.5000 వసూలు చేసే దోపిడీ ఇక్కడ నిత్యకృత్యంగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయ అవినీతిపై వరుసగా ఏసీబీ దాడులు జరుగుతున్న అధికారులు సిబ్బంది లో మాత్రం వారి వైఖరిలో మార్పు రావడం లేదు.

**కోడ్ సిస్టమ్:**

ప్రతి ఫైల్‌కు ఒక కోడ్ వేసి, ఏజెంట్ల ద్వారా బహిరంగంగా కలెక్షన్లు వసూలు చేస్తున్నారు. కార్యాలయం ఎదురుగా 1020 మంది ప్రైవేట్ ఏజెంట్లను తయారు చేసుకుని, వారి ద్వారా

## రామయ్య భూముల్లో ఆక్రమణలపై కొరఢా

పురుషోత్తమపట్నంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

25లోగా ఇళ్లు ఖాళీ చేయాలని అధికారుల హెచ్చరిక



సీఎస్‌లో...



**భద్రాచలం, సెప్టెంబరు 16(ప్రభాతవార్త):** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి భూముల పరిరక్షణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఎటపాక మండలం పురుషోత్తమపట్నంలో దేవస్థానానికి సంబంధించిన

# ఓ అమ్మా నాన్నా.. మమ్మల్నెందుకు అనాథలను చేశారు..

కొణిజర్ల మండలంలో విషాదం

కుటుంబ కలహాలతో భార్యాభర్తలు బలవన్మరణం..

అనాథలైన ఇద్దరు చిన్నారి బిడ్డలు...

శోకసంద్రంలో అమ్మపాలెం గ్రామం..

**కొణిజర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:** విధిరాత అంతలా వెక్కిరించి వెంటాడిందా... అన్నట్లు ఓ భార్యాభర్తలు.. కుటుంబ కలహాలతో క్షణికావేశం లో తీసుకున్న ఓ అనాలోచిత నిర్ణయం.. వారిని బలవన్మరణం వైపు నడిపించి ప్రాణాలు బలితీసుకున్న. ఆ తల్లి దండ్రులు కన్న కలలకు తోడు కన్న బిడ్డల్ని సైతం అనాథలను చేసి అనంత లోకాలకెళ్ళినారు..ఆ అమ్మానాన్నల కోసం ముక్కు పచ్చ లారని చిన్నారి బిడ్డలకు అంతు లేని దుఃఖ శోక సంద్రంలోకి నెట్టింది.





2లో...

# అడ్డగోలుగా జీరో దందా...!!

## మొదటి పేజీ తరువాయి..



ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇక్కడ చేసేదే జీరో దందా అంటే అది కాస్త జిల్లా సరిహద్దులు దాటి వేరే జిల్లాకు తరలించకపోవడం ఏంటని జిల్లా ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఈ జీరో దందా పై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి స్టోన్ క్రషర్ యాజమాన్యాలపై వారు జరుపుతున్న జీరో దందా పై చర్యలు తీసుకొని ఈ తతంగం అంతా చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ ఖజానాకు భారీ గండి...**

క్రషర్ నిర్వాహకులు సంబంధిత శాఖ నుండి ప్రభుత్వ భూములను లీజుల పేరుతో స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి చెల్లించాల్సిన చెల్లింపులను చెల్లించి ఇష్టారాజ్యంగా తమ పరిధులకు మించి తవ్వకాలు జరుపుతున్నా కూడా సంబంధిత మైనింగ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో స్టోన్ క్రషర్ నిర్వాహకుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది. దీంతో ప్రభుత్వానికి రావలసిన ఖజానా కు గండిపడుతుంది. ప్రభుత్వ భూములను ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ఏర్పడిన ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ అందుకు అనుగుణంగా పనిచేయకపోవడంతోనే స్టోన్ క్రషర్ యాజమాన్యాలు పెట్రేగిపోతున్నాయని జిల్లా వ్యాప్తంగా విమర్శలు మొదలయ్యాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జిల్లాలో నిర్వహించబడుతున్న స్టోన్ క్రషర్స్ యాజమాన్యాలు చేపట్టే తవ్వకాల వద్దకు క్షేత్రస్థాయిలో సందర్శన చేసి కేటాయించిన పరిధిలోనే ఉన్నారా లేక అందనంగా ముందుకు తవ్వకాలు జరుపుతున్నారనేది చూసి వారికి అందుకు అనుగుణంగా జరిమానాలు విధించి ప్రభుత్వ ఖజానా పెంచేందుకు కృషి చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**ఇంటిదొంగలెవరో తేల్చేదెవరు..?**

**కూసుమంచి మండలంలో ఇష్టారాజ్యంగా**

**రెవెన్యూశాఖ తీరు**

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు నియోజకవర్గంలో ఓ పక్క భూ సమగ్ర సర్వే కోసం మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకుని ప్రతిష్టాత్మకంగా కొనసాగు తుంటే..ప్రభుత్వ భూము లు ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు కేటాయించిన భూములకు సంబంధి చిన వివరాలు అందు బాటులో లేక పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ భూముల పరిరక్షణకోసం పకడ్బందీగా చర్యలు తీసుకుని గ్రామస్థాయిలో జీపీవోలను కేటాయించి, ఎక్కడా ప్రభుత్వ భూమి ఒక్క గజంకూడా దుర్వినియోగం కానీ, అన్యాక్రాంతం కానీ కాకుండా రక్షించాలని ఆదేశించినా, కూసుమంచి మండలంలో మాత్రం అధికారుల తీరు నాకేందుకు లే.. విధులకు హాజరయ్యామా..జీతం తీసుకున్నామా... అన్నట్లు ఉండడంతో తహసీల్దార్ కార్యాలయంలో ఫైళ్లే కంటికి కనిపించకుండా పోవడానికి కారణమ వుతుందనేది తేటతెల్లమవుతుంది.

**ఎవరు బాధ్యత వహించాలి..?**

మండలంలోని ప్రభు త్వ భూముల కేటాయింపులకు సంబంధించి తహసీల్దార్ కార్యాలయంలో తప్పకుండా వివరాలు ఉండాలి. అలాంటిది కోట్ల రూపాయల భూమి ఓ ప్రైవేటు కంపెనీకి పరిమితులకు లోబడి లీజుకు కేటాయిస్తే..సదరు యాజమాన్యం రెవెన్యూ అధికారులు, సర్వేయర్ ఇచ్చిన మ్యాప్ ప్రకారం హద్దుల లో ఉన్నారా...? అతిక్రమించారా..? అన్నది పరిశీలన చేయాల్సింది ఎవరు..? అందుకు సంబంధించిన ఫైల్ అప్పుడు ఉన్న అధికారులు ఎందుకు భద్రపరచలేదు..? ప్రస్తుతం ఉన్న అధికారులు తమ ఏరియాలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు, లీజులు తదితర రికార్డులు ఎందుకు పర్యవేక్షించలేదు..? అనేది ప్రస్తుతం మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**జిల్లా అధికారులు రంగంలోకి..?**

కూసుమంచి రెవెన్యూ కార్యాలయంలో అసలు ఏం జరుగుతోందో రంగంలోకి దిగినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ భూముల లీజు పత్రాలు, సర్వే రిపోర్ట్స్, అధికారుల తనిఖీ నివేదికలు ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంచాల్సి ఉండగా, అందుబాటులో లేకపోవడం ఏమిటి..? గతంలో పనిచేసిన అధికారులే ఫైల్ లేకుండా చేశారా...? లేక ప్రస్తుతం పనిచేస్తున్న వారి పాత్ర ఏమైనా ఉందా..? అన్న కోణంలో వివరాలు సేకరించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఏదిఏమైనా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై సమగ్రంగా దర్యాప్తు జరిపించి, ప్రభుత్వ భూముల రక్షణపట్ల ఉదాసీనంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండలప్రజలు కోరుతున్నారు.

# ఖమ్మం ఆర్టీఏ కార్యాలయంలో అవినీతి దందా!

## మొదటి పేజీ తరువాయి..

లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ పనులకు రేటు ఫిక్స్ చేశారని బహిరంగ విమర్శలు వినిపిస్తు న్నాయి.

**నకిలీ పత్రాల మాఫియా:**

ఫైనాన్స్ కట్టని వాహనాలకు, వివాదంలో ఉన్న బండ్లకు ఆధార్ కార్డులను కూడా ఫోర్జరీ చేసి నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సామాన్యుల ఆధార్ వివరాలు మార్చి తప్పుడు చిరునామాలతో RCలు ఇస్తున్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండానే దళారు లు ఇచ్చిన పత్రాలను అధికారులు ఆమోదిస్తున్నా రనే విమర్శలు వస్తున్నాయి.

**వరుసగా ఏసీబీ దాడులు.**

గత డిసెంబర్ 2025 లో.. ఏసీబీ అధికారులు 2 రోజుల పాటు 20 గంటలకు పైగా సోదాలు చేశారు.

13 మంది ఏజెంట్లను అదుపులోకి తీసుకుని రూ.78,120 నగదు, 837 ఒరిజినల్ ఆర్ సి లు, డ్రైవింగ్ లైసెన్స్‌లు స్వాధీనం చేసుకున్నారు.

అటెండెన్స్ రిజిస్టర్, క్యాష్ రిజిస్టర్ సరిగా లేవు. అనధికార వ్యక్తులు అధికారిక పత్రాలు నిర్వహిస్తున్నట్లు తేలింది.

అశ్వారావుపేట చెక్ పోస్ట్‌లో ఫిట్నెస్ సర్టిఫికేట్ కు ట్రక్కు ట్రైర్లను బట్టి రూ.200 నుంచి రూ.800 వరకు వసూలు చేస్తున్నట్లు తిదితీ గుర్తించింది. దాడి సమయంలో ఓ అధికారి కలెక్టరేట్ మీటింగ్‌లో ఉన్నారని తెలుసుకుని, ఇంట్లో ఉన్న నగదు, కీలక డాక్యుమెంట్లు బయటకు పంపించారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఎందుకు ఏజెంట్లను ఆశ్రయించాల్సి వస్తోం దని సామాన్య వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

**అంతా మా ఇష్టం.!**

**ఆర్టీఏ అధికారుల వింత పోకడ.**

ఖమ్మం జిల్లాలో అంతా ఇష్టం , మేం ఏం చేసినా చెల్లుబాటు అవుతుందని ఆర్టీఏ అధికా రుల వింత పోకడ సాగిస్తున్నారు. కార్యాల యంలో జరుగుతున్న అవినీతిపై ప్రశ్నిస్తుంటే అక్రమ కేసులు బనాయిస్తామంటూ సదరు అధికారి బెదిరింపులకు దిగడం తీవ్ర వివాదా స్పదం అవుతుంది. కార్యాలయంలో గత కొంత కాలంగా కొందరు సిబ్బంది అధికారుల అండదండలతో ఇష్టారీతిన ప్రవర్తించడం, అక్రమ వసులు పాల్పడడం చోటు చేసుకుంటుంది దీంతో ఇదేమని ప్రశ్నించిన కొందరిపై సదరు అధికారి ఒంటి కాలు మీద లేవడం మమ్మల్ని ప్రశ్నిస్తావా..? బెదిరింపులకు దిగుతావా..? అంటూ ఎదురు దాడికి దిగడం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన వ్యవహారాలపై బుధవారం కొందరు మీడియా ప్రతినిధులు ఆర్టీఏ అధికారిని వివరణ కోరెందుకు వెళ్లగా ఛానల్ లోగోలను విసిరి కొట్టడం అంతు చూస్తాను అంటూ బెదిరించడం తీవ్ర వివాదాస్పదమైంది. సదరు అధికారి తీరు పై బాధితులు పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, రవాణా శాఖ మంత్రి జిల్లాపై దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి.



# ఎలుకల మందు తాగి బాలిక ఆత్మహత్య

## సమగ్ర దర్యాప్తు చేయాలంటున్న మహిళా సంఘాలు

**ఖమ్మం అర్బన్ , సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త )**

ఖమ్మం నగరంలోని టేకులపల్లి కె సి ఆర్ టవర్స్ ఓ మైనర్ బాలికపై సంబంధించిన విషాద ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం.. సుమారు వారం రోజుల క్రితం ఓ బ్లాక్ లో ఉన్న సదరు బాలిక ను అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు సంచలనంగా మారింది. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనంతరం కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అక్కడ చికిత్స పొందుతున్న బాలిక బుధవారం ఉదయం మృతి చెందిన ఘటన తో కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే యువకుడు పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే అంశంపై హవేలీ సీఐ భాను ప్రకాష్ ను వివరణ కోరగా కుటుంబీకులు ఓ యువకుడు పై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారని సమగ్ర విచారణ జరిపిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. అయితే ఈ ఘటన పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని సీపీఎం, మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యులెవరన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. యువతి మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఓ అమ్మా నాన్నా.. మమ్మల్నెందుకు అనాథలను చేశారు

## మొదటి పేజీ తరువాయి..



ఏనా ఆ చిన్నారి బిడ్డలకు మొఖకు జవాబు చెప్పే దేవుడు కూడా లేని ఘోర విషాదం ఘటన కొనిజర్ల మండలం, అనంతారం గ్రామంలో బుధవారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు, మృతుల బంధువులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొనిజర్ల మండల పరిధిలో అనంతారం గ్రామానికి చెందిన తేజావత్ హరిప్రసాద్ (32) వృత్తి ఆటో డ్రైవర్,అన్నవరం గ్రామానికి చెందిన సునీత (28)తో సుమారు 15 ఏళ్ళ క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం.కాగా వారిలో మనోహర్ 7వ తరగతి,భార్గవి 5వ తరగతి చదువుతున్నారు. హరి ప్రసాద్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని హాయిగా పోషించుకుంటున్న తరుణంలో. గత కొద్ది రోజులు క్రితం వీరిరువురి భార్య భర్తల మధ్య చోటుచేసుకున్న చిన్న వివాదంతో.బుధవారం నాడు ఉదయం హరి ప్రసాద్ (విన్నోదు)ఆటో నడపటానికి ఖమ్మం వెళ్ళగా, అతని సునిత పిల్లలను స్కూల్ కు పంపింది. ఖమ్మం వెళ్ళిన గంట తరువాత హరి ప్రసాద్ తన సోదరుడుకి ఫోన్ చేసి.. అన్నా నన్ను క్షమించు నేను చనిపోతున్నాను , నా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సమాచారం అందించాడు. దీంతో విషయం తెలుసుకున్న అతని భార్య సునిత ఇంట్లో ఫ్యానుకు ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె బిడ్డలు చనిపోయిన తమ అమ్మా , నాన్నా మేమేం పాపం చేశాము మమ్మల్ని ఇలా అనాధలను చేసి ఎందుకు వదిలి వెళ్ళారా అన్నట్లు.. ఆ పసి బిడ్డలు కన్నీరు పెట్టుకొని బోరున విలపిస్తూన్న తీరు..చూసిన స్థానిక గ్రామస్తులను సైతం కన్నీరు మున్నీరుగా విలపించేలా చేసింది. ఇట్టి ఘటనపై పలువురు మాట్లాడుతూ అమ్మానాన్నల ప్రేమ అంటే ఇదేనా.. కన్న బిడ్డలకు ప్రేమను పంచడం అంటే బలవన్ మరణానికి పాల్పడడమా... ఈ మాత్రం దానికే పిల్లల్ని కని.. వారిని అనాధలు చేయడమెందుకని చెప్తూ బరువెక్కిన హృదయాలతో వెనుతిరిగారు.కాగా హరి ప్రసాద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని స్థానిక పోలీసులకు సమాచారం అందించగా సెల్ ఫోన్ సిగ్నల్ ఆటో నెంబర్ ఆధారంగా ఖమ్మం ఖానాపురం సమీపంలో గల సాగర్ కెనాల్ వంతెన వద్ద ఉన్నట్లు గుర్తించి అక్కడికి వెళ్లగా ఆటో , చరవాణి, చెప్పులు మాత్రమే కనిపించాయి. దీంతో పోలీసులు కాలువలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అనుమానంతో ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో సాగర్ కాలువలో గాలింపు చర్యలు చేపట్టారు. మరో వైపు స్థానిక ఎస్ఐ సూరజ్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇట్టి ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, విచారణ చేస్తున్నామని తెలిపారు.

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

**నిందితుడిని రిమాండ్ కు తరలింపు**

**ఆళ్లపల్లి 16 సెప్టెంబర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీ పరిధిలో జల్లేరు వాగు పక్కన గత శుక్రవారం రాత్రి పూనెం నారాయణ అలియాస్ రామనారాయణ అనే వ్యక్తి కత్తిపోట్లకు గురై అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ కేసులో నిందితులు దొరకకపోవడంతో పోలీసులు అనుమానితులను విచారించగా డిఎస్పి వెంకన్నబాబు టేకులపల్లి సిఐ సత్యనారాయణ, స్థానిక ఎస్సై సోమేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడైన పూనెం నారాయణ గత కొన్ని సంవత్సరాలుగా సుద్దరేవు గ్రామానికి చెందిన కొమరం రామనాథం (59) వద్ద వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని, గత కొన్ని రోజులుగా వారి కుటుంబంలో గొడవలు జరుగుతున్న నేపథ్యంలో మృతుడు మీ కుటుంబాన్ని చంపుతానని బెదిరించడంతో ఈ నెల 11వ తేదీ శుక్రవారం రాత్రి మృతుడు ఇంటికి వెళ్లి గొడవ చేయగా కొమరం రామనాథం అతన్ని బయటకు పంపించాడని, అదే రాత్రి 11 గంటల సమయంలో క్షణికావేశంతో ఉన్న కొమరం రామనాథం జల్లేరు వాగు వద్ద క్షుద్రపూజలు చేస్తున్న పూనెం నారాయణతో గొడవపడి కత్తితో ఛాతీ భాగంలో పొడిచినట్లు విచారణలో ఒప్పుకున్నాడని, ఘటన అనంతరం నిందితుడు మృతదేహాన్ని అక్కడే వదిలి తాను ఉపయోగించిన కత్తిని దక్షి ణ దిశగా 20 మీటర్ల దూరంలో పొదల్లో వేశానని తెలపడంతో నిందితుడు చూపించిన ప్రదేశం నుంచి పంచుల సమక్షంలో కత్తిని స్వాధీనం చేసుకున్నామని, ఈ కేసుకు సంబంధించిన ఇతర పరిస్థితులు, సాక్ష్యాలు మరియు శాస్త్రీయ ఆధారాలను దర్యాప్తులో సేకరిస్తున్నామని, దర్యాప్తు అనంతరం చట్టపరంగా చర్యలు చేపడతామని తెలిపారు, హత్యకు పాల్పడిన కొమరం రామనాథంపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు, ఈ నేరానికి సంబంధించిన సమాచారం ఏమైనా తెలిస్తే పోలీసులకు సహకరించాలని, నేరాలు అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు, ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన టేకులపల్లి సిఐ సత్యనారాయణ, ఎస్సై సోమేశ్వర్ మరియు టేకులపల్లి పోలీస్ సిబ్బందికి డిఎస్పి వెంకన్నబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## 350 కిలోల రేషన్ బియ్యం పట్టివేత

**ఇద్దరిపై కేసు నమోదు.. ఆటో సీజ్**

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి మండలం లక్ష్మీ ౹పురం గ్రామంలో 350 కిలోల అక్రమ రేషన్ బియ్యంని తడికలపూడి నుంచి లక్ష్మీ ౹పురం వైపు వస్తున్న ఆటోను పోలీసులు తనిఖీ చేస్తుండగా, పోలీసులను చూసిన డ్రైవర్ ఆటోను వెనక్కి తిప్పి వెళ్లేందుకు ప్రయత్నించాడు. దీంతో సిబ్బంది వెంబడించి ఆటోను పట్టుకున్నారు. తనిఖీ చేయగా 350 కిలోల రేషన్ బియ్యం లభించింది. డ్రైవర్ గుగులోత్ కుమార్‌ను విచారించగా తడికలపూడి పరిసర గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి కారేపల్లికి చెందిన బానోత్ కోటేష్‌కు విక్రయిస్తున్నట్లు ఎస్సై తిరుపతికి తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనపై గుగులోత్ కుమార్, బానోత్ కోటేష్‌లపై 6ఏ కేసు నమోదు చేసి, బియ్యం, ఆటోను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ రేషన్ బియ్యాన్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై తిరుపతి, ఏఎస్సై నరసింహారావు, పోలీస్ సిబ్బందిని సీఐ సత్యనారాయణ అభినందించారు.

## పెనుబల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం నూతన కమిటీ ఏర్పాటు

**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**





ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు జెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం పెనుబల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం నూతన కమిటీని ఎన్ను కున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా వీయం బంజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ తాళ్లూరి రవి ని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అడవి మల్లెల ఉప సర్పంచ్ తేళ్ల ఆనందరావు ను ఎన్నుకున్నారు.

## చంద్రుపట్ల అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాస ఉత్సవాలు

**కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

చంద్రుపట్ల సెక్టార్ పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ నందు ఉన్న అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాస ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి ప్రమీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారులు పౌష్టికాహారం తినాలని రక్తహీనత ,నివారణ కొరకు విటమిన్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తీసుకోవాలని సూచించారు. కిశోర బాలికల్లో మరియు మహిళల్లో రక్తహీనత శాతం తగ్గించడం కొరకు తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపీవో నిర్మల జ్యోతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రం నుంచి అందించే పౌష్టికాహారం తినాలని ,వ్యాధుల నుంచి జాగ్రత్తగా ఉండాలని సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సర్పంచ్ విజయలక్ష్మి ౹ వెంకటేశ్వరరావు, సెక్రెటరీ లక్ష ౹్మణరావు, వార్డ్ మెంబర్స్ సీతారాములు, రవి, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత, స్కూల్ టీచర్స్,జ్యోతి పద్మ, మంగమణి, యశోద, కృష్ణవేణి, రాధా, కృష్ణవేణి, ఆయాలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం సబ్ స్టేషన్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)**

దుమ్ముగూడెం మండలంలోని దుమ్ముగూడెం సబ్స్టేషన్ వద్ద ఈనెల 18వ తేదీన విద్యుత్ వినియోగదారుల సదస్సు (లోకల్ కోర్టు) నిర్వహిస్తున్నట్లు ఏఈ మోహన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ వినియోగదారుల టి జి ఎన్ పి డి సి ఎల్ ఫోరం చైర్మన్ ఆదేశాలతో మండలంలోని వివిధ విద్యుత్ సమస్యలపై వినియోగదారులు హాజరై దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు ఈనెల 18వ తేదీన ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన తెలిపారు మీటర్ సమస్య విద్యుత్ కనెక్షన్ సమస్య విద్యుత్ బిల్లులో హెచ్చుతగ్గులు లో వోల్టేజి సర్వీసు పేరు మార్పు తదితర సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు

## కొల్లు చెరువులో లక్ష చేప పిల్లల విడుదల

**మత్స్య సంపద అభివృద్ధికి శ్రీకారం అక్రమ చేపల వేటకు అడ్డుకట్ట**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని కొల్లు చెరువులో మత్స్య సంపద అభివృద్ధికి మత్స్యశాఖ ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. మత్స్య సహకార సంఘం సభ్యులు చెరువులో లక్ష బొచ్చ, గడ్డి రకం చేప పిల్లలను బుధవారం ఉత్సాహంగా విడుదల చేశారు. మత్స్యకారులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు చెరువులో మత్స్య సంపదను పెంపొందించడమే లక్ష ్యంగా చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. అక్రమ చేపల వేటకు కఠిన హెచ్చరిక: కొల్లు చెరువులో గాలాలు వేసి చేపలు పట్టడం పూర్తిగా నిషేధమని మత్స్య సహకార సంఘం సభ్యులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి చేపలు పట్టే వారిపై భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. చెరువులో విడుదల చేసిన చేప పిల్లలను సంరక్షి స్తూ మత్స్య సంపద అభివృద్ధికి మత్స్యకారులు, స్థానికులు సహకరించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చంద్రుగొండ ప్రభాతవార్త**



చంద్రుగొండ మండలం లోని రోడ్డు ప్రమాదం లో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది పోలీసుల వివరాల ప్రకారం ఈనెల 08.09.2026 రాత్రి సుమారు 07:30 గంటలకు మద్దుకూరు గ్రామానికి చెందిన తంబళ్ల రమేష్ బాబు, చంద్రుగొండలోని బాలు రైస్ మిల్లు వద్ద పని చూసుకొని హీరో హోండా బైక్‌పై మద్దుకూరు వెళ్లేందుకు మెయిన్ రోడ్డుపైకి వస్తుండగా, చంద్రుగొండ నుండి మద్దుకూరు వైపు యాక్టివాపై వచ్చిన మద్దుకూరు గ్రామానికి చెందిన మరో వ్యక్తి అతని బైక్‌ను ఢీకొట్టగా రమేష్ బాబు తలకు తీవ్ర గాయం కావడంతో ఖమ్మంలోని సాయి మారుతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం అనగా 16.09.2026 ఉదయం 11:30 గంటలకు రమేష్ బాబు మరణించాడు. మృతుని భార్య తంబళ్ల కీర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చంద్రుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడమైనది.అని పోలీసులు తెలిపారు

## మహాత్మ జ్యోతిబాపూలే కళాశాల్లో అతిథి అధ్యాపక పోస్టులు

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు**

**సెప్టెంబర్ 18 వ తేదీన డెమో, ఇంటర్వ్యూలు**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 16(ప్రభాతవార్త):**



అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల(పురుషులు)డిగ్రీ కళాశాల్లో అతిథి అధ్యాపక ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోవాలని. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు!!కోరారు. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి సిహెచ్ రాంబాబు ఆదేశాలతో అతిథి అధ్యాపక ఉద్యోగాలకు బుధవారం ప్రకటన చేశారు. గణితం. భౌతికశాస్త్రల పాఠ్యాంశాల్లో విద్యాబోధనకు అధ్యాపక ఖాళీలు ఉన్నాయని. ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. సంబంధిత సబ్జెక్టుతో పోస్ట్ గ్రాడ్యుయేట్లో 55 శాతం మార్కులు కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. రాష్ట్ర అర్హతపరీక్ష(స్టేట్ ఎలిజిబుల్టీ టెస్ట్). జాతీయ స్థాయి అర్హతపరీక్ష(నేషనల్ ఎలిజిబుల్టీ టెస్ట్)పాసైన అభ్యర్థులుకు. డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ(పీహెచ్డీ)కల్గి బోధన అనుభవమున్న అభ్యర్థులుకు ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల్లో సెప్టెంబర్ 18 వ తేదీన నిర్వహించే డెమో,ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. నిరుద్యోగులు బయోడేటా ఫొటో పాటు ఒరిజినల్ స్టడీ సర్టిఫికెట్స్,జిరాక్స్ కాపీలతో రావాలని.సందేహాలకు మొబైల్ నెంబర్లు 9951734877, 9959428438 లలో సంప్రదించాలన్నారు.




## ఆదివాసి సాంప్రదాయాలతో కొత్తల పండుగ

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)



ఉత్తర కార్తె మొదటి పాద పర్వదినానకొత్తల (కుర్మిన్ పండుం)పండగను దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామంలో ఆదివాసీలు సంస్కృతి సాంప్రదాయాలతో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గ్రామ పెద్దలు పటేల్ పూజారి ఆధ్వర్యంలో వన ప్రకృతి దేవుళ్లకు గ్రామ దేవతకు ఉత్తర కార్తె మొదటి పాద ప్రకృతి వనాల నుండి లభించే పండ్లు కాయలు నైవేద్యాలు సమర్పించి పూజ కార్యక్రమాలు నిర్వహించి మొక్కు చెల్లించి వన ప్రకృతి దేవతలకు ఇలవేల్పులకు పూర్వీకులకు నైవేద్యాలు సమర్పించి గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో కొత్తల పండుగను నిర్వహించారు కుటుంబ సమేతంగా పిల్లాపాపలతో గ్రామ శివారులో వనభోజన కార్యక్రమాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తెల్లం ధర్మయ్య వీరాస్వామి పూనం రాంమూర్తి తెల్లం లక్ష్మీ ‌ ‌ ‌ ‌ ృ నర్సు గట్టుపల్లి క్రిష్ణ సోందె మల్లుదొర గట్టుపల్లి వెంకటేశ్వర్లు కనితి నారాయణ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాము కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)



మండల పరిధిలోని లక్ష్మీ ృనగరం గ్రామానికి చెందిన మద్ది రాము అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం ఇసుక లారీ ఢీకొట్టడంతో మృతి చెందాడు మృతుని కుటుంబాన్ని స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ తెల్లం వెంకటరావు బుధవారం పరామర్శించారు లక్ష్మీ ృనగరంలోని మృతుడు మద్ది రాము ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం సీతమ్మ తెల్లం హరికృష్ణ పిలక వెంకటరమణారెడ్డి నటరాజస్వామి కెల్లా శేఖర్ గడ్డం బాలాజీ సందీప్ రెడ్డి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణసాగర్ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా

### ఈనెల 18న నిర్వహణ

సారపాక, ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ లో ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు వివిధ పరిశ్రమల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ కల్పించేందుకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్‌షిప్ మేళాను ఈనెల 18న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ముందుగా అప్రెంటిస్‌షిప్ ఇండియా వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకుని, నమోదు పత్రం, బయోడేటా, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో మేళాకు హాజరుకావాలని సూచించారు. పలు ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు మేళాకు హాజరై అప్రెంటిస్‌షిప్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వైభవంగా సీతారాముల నిత్యకళ్యాణం

### భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు..

### 'జై శ్రీరామ్' నామస్మరణతో

### మార్మోగిన ఆలయ ప్రాంగణం

భద్రాచలం కల్చరల్, సెప్టెంబరు 16 (ప్రభాతవార్త):



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం సీతారాముల నిత్యకళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన తదితర నిత్యకైంకర్యాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం నిత్యకళ్యాణ వేడుకలకు శ్రీకారం చుట్టారు. కళ్యాణ మండపంలో సీతారామచంద్రస్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కొలువుదీర్చారు. వేద పండితులు, అర్చకుల మంత్రోచ్చారణల నడుమ ఆగమ, వైదిక సంప్రదాయాలకు అనుగుణంగా కళ్యాణ క్రతువులను నిర్వహించారు. మంగళవాద్యాల నడుమ మంగళసూత్రధారణ, తలంబ్రాలు తదితర కళ్యాణ ఘట్టాలను భక్తులు భక్తిపారవశ్యంతో తిలకించారు. నిత్యకళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. 'జై శ్రీరామ్' నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. సీతారాముల దివ్యకళ్యాణాన్ని తిలకించిన భక్తులు తమ కుటుంబాలపై స్వామివారి కృపాకటాక్షాలు ఉండాలని ప్రార్థించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. దివ్య దర్శనంతో ఆధ్యాత్మిక ఆనందందక్షి ‌ ‌ ణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచల క్షేత్రంలో ప్రతిరోజూ నిర్వహించే సీతారాముల నిత్యకళ్యాణం భక్తులకు దివ్యానుభూతిని కలిగిస్తోంది. నిత్యకళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి.

## సీనియర్లకే పదవులు ఇవ్వాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు

చర్ల, సెప్టెంబర్ 16, ( ప్రభాతవార్త )

కాంగ్రెస్ పార్టీ కోసం అధికారంలోకి రాక ముందు నుండి పార్టీ అట్టిపెట్టుకొని పార్టీ కోసం కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పదవులు కట్టబెట్టాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు అధిష్టానానికి సూచించారు. భుదవారం కాంగ్రేస్ పార్టీ రెండవ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేటెడ్ పద్ధతిలో సొసైటీ పాలక మండలి ఏర్పాటు చేపట్టనున్న నేపద్యంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు రామకృష్ణ అవుల విజయ బాస్కర్ రెడ్డిలకు చర్ల సత్యనారాయణ పురం సొసైటీ చైర్మన్ పదవులు కేటాయించాలని డిమాండ్ చేసారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీని అంటిపెట్టు ఉన్న నాయకులకు పదవులు ఇవ్వకుండా ఒక వర్గానికే సొసైటీలను కేటాయించేలా లోపాయికార ఒప్పందాలు జరుగుతున్నాయని వీటువంటి వాటిపై ఇప్పటికే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇక జిల్లా రాష్ట్ర నాయకత్వం కలుగజేసుకొని నామినేటెడ్ పోస్టుల విషయంలో సీనియర్ నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో బండారు రామకృష్ణ ఆవుల విజయ బాస్కర్ రెడ్డి జవ్వాది రవికుమార్ సుందరి సురేష్ అలవాల బాలు వాసు దోమల రవికాంత్ తోటమల్ల వర ప్రసాద్ పటేల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)

దుమ్మగూడెం మండలం నారాయణరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని పౌలూరిపేట గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ బుధవారం ప్రారంభించారుగత కొంతకాలంగా గ్రామంలో ఒకే ట్రాన్స్ ఫార్మర్ ఉండటం వల్ల లోవోల్టేజ్ సమస్య తీవ్రంగా ఉండేది వోల్టేజ్ హెచ్చుతగ్గుల కారణంగా ఇళ్లలో లైట్లు ఫ్యాన్లు మోటార్లు కాలిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేసేవారుఈ సమస్యను కాంగ్రెస్ నాయకుడు పాయం శేఖర్ సర్పంచ్ కల్లూరి ఆదినారాయణ గ్రామస్తులు భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దృష్టికి తీసుకెళ్లారు అందుకు ఎమ్మెల్యే స్పందించి విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతన ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించారునూతన ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభంతో గ్రామంలో విద్యుత్ సమస్య తీరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు స్థానిక సర్పంచ్ విద్యుత్తు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పాయం శేఖర్ లైన్ మెన్ నజీర్ వార్డు మెంబర్ ఉబ్బ నాగమణి సంతోష్ రాజేష్ సోందే భద్రయ్య కుంజా వెంకయ్య ఉబ్బ రాజులు ముత్తయ్య జగిడి రాజబాబు గ్రామస్తులు పాల్గొన్నారు



# 19వ తేదీ నాటికి ఎన్రోల్మెంట్ పెంచుతాం

### ఎంఈఓకు తల్లిదండ్రులు,

### ఉపాధ్యాయురాలి హామీ

భద్రాచలం అర్బన్, సెప్టెంబర్ 16(ప్రభాతవార్త):



తాతగుడి సెంటర్‌లో నూతనంగా ప్రారంభించిన ప్రీప్రైమరీ కేంద్రంలో ఈ నెల 19వ తేదీ నాటికి విద్యార్థుల సంఖ్యను 30కి పెంచుతామని తల్లిదండ్రులు, ఉపాధ్యాయురాలు శిరీష మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్‌రావుకు హామీ ఇచ్చారు. బుధవారం భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, మండల విద్యాశాఖ అధికారి బెక్కంటి శ్రీనివాస్‌రావు ప్రీ ప్రైమరీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన విద్యార్థుల ఏకరూప దుస్తులు, బెల్టులు, టైలు, పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులకు సంబంధించి పలు ఫిర్యాదులు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అన్ని రకాల వసతులతో ఉచిత విద్యను అందిస్తున్నందున గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు జాన్సన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపయ్య, ఉపాధ్యాయురాలు శిరీష, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 16: (ప్రభాతవార్త)

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును




ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బి. వేణుగోపాల్, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.




## నేటి నుండి ఖమ్మం అర్బన్ మండల క్రీడలు ప్రారంభం

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్16(ప్రభాత వార్త )




నేటి నుండి మూడు రోజులపాటు ఖమ్మం అర్బన్ మండల్ నార్త్ లెవెల్ గేమ్స్ మీట్ న్యూ విజన్ స్కూల్ ఖమ్మం నందు జరగనున్నాయని ఎస్ జి ఎఫ్ మండల కార్యదర్శి బియ్యాని కృష్ణయ్య తెలియజేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని శైలజాలక్ష్మి ృ, కన్వినర్ న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపల్ ఆలీ మాట్లాడుతూ ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లేబర్లోని ప్రభుత్వ ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అండర్ 14 అండర్, 17 బాల బాలికలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రీడల్లో పాల్గొనుటకు అర్హులని, 17 9 2026న అండర్ 14 అండర్ 17 బాలురకు , 18 9 2026 అండర్ 14 అండర్ 17 బాలికలకు కబడ్డీ కోకో వాలీబాల్ క్రీడలు ఉంటాయని వారు తెలియజేశారు . విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొని విజయాన్ని పొంది జిల్లా స్థాయిలో జరిగే అటువంటి క్రీడలకు సిద్ధపడి జిల్లా స్థాయిలో మన ఖమ్మం అర్బన్ మండలం నార్త్ లెవెల్ నుండి విజయాన్ని సాధించాలని వారు తెలియజేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు నాగుల్ మీర , రాము నాగ ప్రసాద్ , రోజ, సంపత్ కుమార్, పిడి,టిడిపి లు హాజరై జరిగే క్రీడలకు డ్రాస్ తీయడం జరిగిందని వారు తెలియజేశారు.

## త్రివేణిలో ఓజోన్ పరిరక్షణపై అవగాహన

**వ్యాసరచన, చిత్రలేఖన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**

ఖమ్మం విద్యా విభాగం, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త:



వరల్డ్ ఓజోన్ డేను పురస్కరించుకుని ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణ సంరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని త్రివేణి పాఠశాల, ఖమ్మం శాఖలో నిర్వహించారు. ఓజోన్ పొర ప్రాధాన్యత, దాని క్షీ ణత వల్ల కలిగే ప్రభావాలు, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. ఓజోన్ పొర భూమిపై జీవరాశులకు రక్షణ కవచంగా పనిచేస్తుందని, దాని పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అవసరమని అన్నారు. పర్యావరణ హితమైన అలవాట్లను పాటిస్తూ, ప్రకృతి సంరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఓజోన్ పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ అంశాలపై విద్యార్థులు తమ ఆలోచనలను సృజనాత్మకంగా వ్యక్తీకరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన టాప్5 విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళికృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూపిఐ పై చార్జీల దోపిడీ పేదోడి జేబు కొట్టే కుట్ర

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**

ఖమ్మం సెప్టెంబర్ 16, ప్రభాత వార్త:



సామాన్యుడు డిజిటల్ పేమెంట్ చేస్తే కూడా చార్జీల పేరుతో దోచుకోవాలని చూస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ తీరు దారుణమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ధ్వజమెత్తారు. కొత్తగా యూపిఐ పేమెంట్లపై చార్జీలు వసూలు చేయాలని కేంద్రం యోచిస్తుండటంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."నోట్ల రద్దుతో మొదలుపెట్టి డిజిటల్ ఇండియా అని గొప్పలు చెప్పి, ఇప్పుడు అదే డిజిటల్ లావాదేవీలపై చార్జీల పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల రక్తం తాగాలని చూస్తోంది బీజేపీ. టీ కొట్టు, కూరగాయల బండి దగ్గర కూడా 10 రూపాయలు యూపిఐ చేస్తే చార్జీ కట్టాలా? ఇది దోపిడీ కాదా?అదే విధంగా నాడు నల్లధనం తీసుకొచ్చి పేద ప్రజల అకౌంట్ లో వేస్తామని మోసంచేసింది నిజం కాదా? అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్లు మాఫీ చేసే మోదీ ప్రభుత్వం, సామాన్యుడి చెమట డబ్బుపై కన్నేసింది. బ్యాంకుల్లో మినిమం బ్యాలెన్స్ లేదని దోపిడీ, ఇప్పుడుయూపిఐ చేస్తే దోపిడీ. ఇది ప్రజా ప్రభుత్వమా? దోపిడీ ప్రభుత్వమా?తక్షణమే యూపిఐ చార్జీల ప్రతిపాదనను వెనక్కి తీసుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యపరిచి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. అన్నారు. బీజేపీ దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగడతాం" అని హెచ్చరించారు.

## 22ఎ నిషేధిత జాబితాలో ప్రైవేట్, ఇంటి స్థలాలను తొలగించాలి

**టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 16(ప్రభాత వార్త )



తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యాలయం పిలుపు మేరకు ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీజ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 22ఎ నిషేధిత జాబితాలో ఉన్న ప్రైవేట్ పట్టా భూములు, ఇంటి స్థలాలను వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించి, వాటి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించాలని22ఏ నిషేధిత జాబితాలో పట్టా భూములు, ఇంటి స్థలాలు ఉండటం వల్ల వాటి రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాలలో ఈ సమస్య అధికంగా ఉందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడే ఉద్దేశంతో 22ఎ నిషేధిత జాబితాలో ప్రభుత్వ భూములను సబబే కానీ అధికారుల తప్పిదాల కారణంగా ప్రైవేట్, పట్టా భూములు, ఇంటి స్థలాలు కూడా నిషేధిత జాబితాలో చేరడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు, తర తరాలుగా తమ భూములను అనుభవిస్తూ, పట్టాదారు పాస్‌బుక్ ఇతర హక్కు పత్రాలు కలిగి ఉన్నప్పటికీ 22ఏ జాబితాలో ఉండటం వల్ల భూముల రిజిస్ట్రేషన్లు ఆగాయని తెలిపారు, కావున సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, ప్రభుత్వ భూములు కాని ప్రైవేట్, పట్టా భూములు, ఇంటి స్థలాలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరామని అన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండబాల కరుణాకర్, వనమా వాసు, మల్లాది హనుమంతరావు, అరెం వరలక్ష్మి ృ, అరెం రామయ్య, తాత సుధాకర్, నాగార్జున శ్రీను, వాసిరెడ్డి భాస్కరరావు, మందపల్లి కోటి, మంద వెంకటనారాయణ, నూక హనుమంతరావు, మారేడు పుల్లారావు, పాలడుగు కృష్ణప్రసాద్, మేకల సత్యవతి, మందపల్లి రజిని, నల్లమాస మల్లయ్య, నల్లమల శ్రీను, రాయల కోటేశ్వరరావు, అశ్వినీ కుమార్, నాగార్జున, పాల్గొన్నారు.

## వరి ఏడు సన్న రకాల కొనుగోలు వివరాలు నమోదు చేసుకున్న రైతులకే బోనస్

**రేపటితో నమోదు గడువు ముగుస్తుంది.**

**జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య.**

ఖమ్మం వ్యవసాయం సెప్టెంబర్ 16: (ప్రభాతవార్త)

వరి పంట పండించే రైతులు తాము కొనుగోలు చేసిన ఏడు సన్న రకాల వరి విత్తనాలకు సంబంధించిన కొనుగోలు బిల్లును తీసుకొచ్చి తాము వరి విత్తనాలు కొనుగోలు చేసిన విత్తన డీలర్ల ను సంప్రదించి ఆన్లైన్ పోర్టల్ లో వివరాలు నమోదు చేసుకోవాలి. అదేవిధంగా వరి రైతులు సొంత విత్తనం ఉపయోగించి లేదా, ఇతర రైతుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసి, వరి సాగు చేసినట్లయితే సంబంధిత రైతు ధ్రువీకరణ పత్రం తీసుకొని తమకు సంబంధించిన మండల ఏ. ఈ. ఓ (వ్యవసాయ విస్తరణాధికారిని) సంప్రదించి ఆన్లైన్ పోస్టర్లో లో వివరాలు నమోదు చేసుకోవాలి. కావున వరి ఏడు సన్న రకాల సాగు చేసిన వరి రైతులు అందరూ సెప్టెంబర్ 17 తేదీ లోగా తమ వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకుని ప్రభుత్వం అందిస్తున్న బోనస్ ను పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య తెలియజేశారు.

## అంగన్వాడీ లో గడువు సామీపిస్తున్న పాల ప్యాకెట్లు

**లబ్దిదారులు ఆందోళన**

**అధికారులు దృష్టి సారించాలని డిమాండు**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 16(ప్రభాత వార్త )




రోటరీనగర్‌లో నిర్వహిస్తున్న మిని అంగన్‌వాడీ కేంద్రంలో గడువు తేదీ సమీపిస్తున్న పాల ప్యాకెట్లను లబ్ధిదారులకు అందిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో చిన్నారులకు అందించే పౌష్టికాహార పదార్థాల నాణ్యత, సరఫరా వ్యవస్థపై లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారులు చూపించిన పాల ప్యాకెట్‌పై తయారీ తేదీ 26032026, గడువు తేదీ 22092026గా ముద్రించి ఉంది. సెప్టెంబర్ 16 నాటికి గడువు ముగియడానికి కేవలం ఆరు రోజులే ఉండటంతో, ఇలాంటి పాల ప్యాకెట్లను కేంద్రానికి సరఫరా చేయడంపై లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. గడువు తేదీకి కొద్దిరోజులే ఉన్న ప్యాకెట్లను నిల్వ ఉంచితే, వాటిని వినియోగించే సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వారు పేర్కొంటున్నారు. ఈ మినీ అంగన్వాడీ కేంద్రానికి సుమారు 10 మంది చిన్నార్లు హాజరవుతున్నారని, మరో 18 మంది బాలామృతం పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని సమాచారం. కేంద్రంలో ఆయా లేకపోవడంతో టీచరే చిన్నార్ల సంరక్షణతో పాటు ఇతర పనులను కూడా నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా చిన్నార్లకు సకాలంలో అందాల్సిన పాలు, బాలామృతం తదితర పౌష్టికాహార పదార్థాలు సమయానికి సరఫరా అవుతున్నాయా? సరఫరా చేసిన పదార్థాలను నిబంధనల ప్రకారం నిల్వ చేస్తున్నారా? అనే అంశాలపై కూడా అధికారులు పరిశీలన చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు. గడువు తేదీకి సమీపంలో ఉన్న పాల ప్యాకెట్లను కేంద్రానికి ఎందుకు సరఫరా చేశారు? కేంద్రానికి ఎంత పరిమాణంలో పాలు సరఫరా చేశారు? వాటి సరఫరా, నిల్వ, పంపిణీ వివరాలు ఏమిటి? అనే అంశాలపై సంబంధిత అంగన్వాడీ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.




# మూడేళ్లు గడిచినా.. పూర్తికాని పంచాయతీ భవనం!

**పాఠశాల భవనంలో ఓ మూలన పంచాయతీ కార్యాలయం**

**ఒకే టేబుల్‌పై పాలన.. సిబ్బందికి, ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**భవనం పూర్తయితేనే పరిపాలన మరింత సులభతరం..**

**సర్పంచ్ వజ్జా రామారావు.**

సుజాతనగర్ సెప్టెంబర్ 16 ప్రభాత వార్త..

గ్రామ పరిపాలనకు కేంద్ర బిందువైన పంచాయతీ కార్యాలయానికి సొంత భవనం ఉన్నప్పటికీ.. అది పూర్తికాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలో ఓ మూలన కూర్చొని విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కొత్త అంజనాపురం గ్రామపంచాయతీలో ఈ పరిస్థితి కొనసాగుతోంది. పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభమై సుమారు మూడేళ్లు గడుస్తున్నా భవనం పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**సొంత భవనం ఉన్నా.. పాఠశాలలోనే కార్యాలయం**

కొత్త అంజనాపురం గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా భవనాన్ని నిర్మించేందుకు పనులు చేపట్టారు. నిర్మాణం జరుగుతున్న సమయంలోనే పంచాయతీ కార్యాలయ కార్యకలాపాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి వచ్చింది. అయితే కాలం గడుస్తున్నా భవనం పూర్తికాకపోవడంతో పంచాయతీ కార్యదర్శి ప్రస్తుతం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలోని ఒక మూలను కార్యాలయంగా ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాల విద్యార్థులకు సంబంధించిన కార్యకలాపాలు జరిగే ప్రదేశంలోనే పంచాయతీ పనులు కూడా నిర్వహించాల్సి రావడంతో కార్యాలయ నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. పంచాయతీకి సంబంధించిన ఫైళ్లు, రికార్డులు, దస్త్రావేజులు, ఇతర సామగ్రిని పరిమిత స్థలంలోనే ఉంచుకోవాల్సి వస్తోంది.



**ఒకే టేబుల్‌పై అన్ని పనులు**

పంచాయతీ కార్యదర్శి గ్రామ సర్పంచ్ ఒకే టేబుల్‌పై కూర్చొని వివిధ పంచాయతీ కార్యకలాపాలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. గ్రామస్థులు తమ సమస్యలను వివరించేందుకు వచ్చినప్పుడు వారితో మాట్లాడేందుకు కూడా ప్రత్యేక స్థలం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారిక రికార్డుల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ, ప్రజల సమస్యల పరిష్కారం వంటి పనులను పరిమిత వసతుల మధ్యే కొనసాగించాల్సి వస్తోంది.

**ప్రజలకు తప్పని అవస్థలు**

గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుతుంటాయి. పంచాయతీ పన్నులు, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు, ధ్రువపత్రాలు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై ప్రజలు కార్యదర్శిని సంప్రదిస్తుంటారు. అయితే ప్రత్యేక కార్యాలయ భవనం అందుబాటులో లేకపోవడంతో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వివరించేందుకు అనువైన వాతావరణం లేకుండా పోతోంది. మరోవైపు పాఠశాల భవనాన్ని విద్యార్థుల అవసరాలకు వినియోగించాల్సి ఉండగా, అందులోనే పంచాయతీ కార్యకలాపాలను నిర్వహించడం వల్ల రెండు విభాగాలకూ ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

**మూడేళ్లుగా ఇదే పరిస్థితి**

పంచాయతీ భవనం నిర్మాణం ప్రారంభమై మూడేళ్లు గడుస్తున్నా పనులు పూర్తికాకపోవడంపై గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ప్రజల పాలనకు ఉపయోగపడాల్సిన భవనం ఇలా అసంపూర్తిగా ఉండటంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదని అంటున్నారు. నిర్మాణ పనులు ఏ దశలో నిలిచిపోయాయి.. మిగిలిన పనులకు అవసరమైన నిధులు, ఇతర కారణాలేమిటన్న దానిపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. పంచాయతీ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రత్యేక భవనం అందుబాటులోకి వస్తే పంచాయతీ కార్యదర్శి సౌకర్యవంతంగా విధులు నిర్వహించడంతో పాటు ప్రజలకు కూడా మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని సర్పంచ్ వజ్జ రామారావు అభిప్రాయపడ్డారు. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కొత్త అంజనాపురం పంచాయతీ భవన నిర్మాణంపై అధికారులు దృష్టిసారించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామపంచాయతీకి అప్పగించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## పాల్వంచ అయ్యప్పస్వామి దేవాలయంలో నిర్వహణ వేలం పాటలు

**పాల్గొన్న డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:



పాల్వంచ శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో సీజన్ లో నిర్వహించే వేలం పాటలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో నిర్వహించే పూజా సామాగ్రి దుకాణం 2 లక్షలకు, టీ కొట్టు నిర్వహణ 1 లక్షకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాట కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కొత్వాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ సభ్యులు బండెల శ్రీనివాస్, మేడిద సంతోష్ గౌడ్, మిరియాల కమలాకర్, కనగాల రాంబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి పట్టువస్త్రాలు సమర్పించిన రిపోర్టర్ దంపతులు

రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:



రుద్రంపూర్ ఏరియా గౌతమ్ పూర్ కాలనీ నందు గణపతి మండపం వద్ద మూడో రోజు సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక స్వామి వారికి సింగరేణి వార్త రిపోర్టర్ శేఖర్ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. విఘ్నాలు తొలగించి సకల శుభాలు ప్రసాదించాలని భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## గౌతంపూర్ లో భక్తిశ్రద్ధలతో మూడవ రోజు గణపతి పూజ

రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:

శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామివారి నవరాత్రుల సందర్భంగా గౌతంపూర్ 8 ఇంక్లైన్ కాలనీలో మూడవ రోజు గణపతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గరిక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. కాలనీ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వినాయక మండపాలను సందర్శించిన సీఐ, ఎస్సై

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:



లక్ష్మీ  ్మదేవిపల్లి మండలంలోని వివిధ వినాయక మండపాలను సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల నిర్వాహక కమిటీ సభ్యులతో మాట్లాడి పలు సలహాలు, సూచనలు చేశారు. వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కోరారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ రికవరీ

**బాధితుడికి అప్పగించిన ఎస్సై జీనత్ కుమార్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:ఖమ్మం జిల్లా పాండురంగాపురం గ్రామానికి చెందిన చెన్నమనేని వెంకటేశ్వర్లు 2021 లో తన మొబైల్ ఫోన్ ను పోగొట్టుకోగా, మొబైల్ ఫోన్ వివరాలను సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) పోర్టల్ ద్వారా గుర్తించి మొబైల్ ఫోన్‌ను రికవరీ చేయడం జరిగిందని ఎస్సై జీనత్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. రికవరీ చేసిన మొబైల్ ఫోన్‌ను పోలీస్ స్టేషన్‌లో బాధితుడు చెన్నమనేని వెంకటేశ్వర్లుకు అందించినట్లు తెలిపారు. పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించడంలో సీఈఐఆర్ పోర్టల్ ఎంతగానో ఉపయో గపడుతుందని, ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న సందర్భంలో వెంటనే సంబంధిత పోలీసులను సంప్రదించాలని ఎస్సై సూచించారు.



## ఐకమత్యంతో శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

**అన్నదానం ప్రారంభించిన :సీఐ వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:

శ్రీనగర్ ఐదవ వీధిలో ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ  ్మ గణపతి మండపంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని లక్ష్మీ  ్మదేవిపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈరోజు మండపంలో ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రులు, నిమజ్జనం వరకు ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వ అధికారులు సూచించిన నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. గ్రామంలోని యువతీ యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు ఐకమత్యంతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అ ఖిల, లక్ష్మీ  ్మ గణపతి ఉత్సవ కమిటీ చైర్మన్, శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్, స్థానిక వార్డు సభ్యులు లగడపాటి రమేష్ చంద్, వట్టికొండ పాపారావు, రామకృష్ణ, మురళి, చారి, ప్రవీణ్, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# నైజాంకు ఎదురొడ్డిన నేల

**నాటి పోరాటయోధులకు గుర్తింపు కరువు**

**తెలంగాణ స్వాతంత్ర్య జరుపుకోలేని దుస్థితిలో నేటి నేతలు...**

**తెలంగాణ విమోచన మా విలీనమా తేల్చుకోలేని దుస్థితి...**

తెలంగాణ సాయుధ పోరాటంలో నైజం కు ఎదురొడ్డి నిలిచి పోరాడిన యోధులను కన్న పురిటిగడ్డ మధిర... చరిత్రలో తమకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలుపుకున్న ఈ ప్రాంతం లో నాటి ఆత్మబలిదానాలకు అమరులైన యోధులకు నాయకత్వం వహించిన నిస్వార్థ నేతలకు ఈ గడ్డపై సముచిత గౌరవం ఎండమావిగానే మారింది...రాజకీయ నాయకులకు పట్టణ ప్రధాన వీధుల్లో వారి విగ్రహాలను ఏర్పాటు చేసి పట్టం కడుతున్న నాయకులు నేటి తమ స్వతంత్ర జీవనానికి త్యాగం చేసిన త్యాగదనులను విస్మరించడం శోచనీయం.... నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది స్వతంత్రతతో స్వేచ్ఛ వాయువులు పీల్చిన నేటి రోజు ను ఆ స్మృతులను స్మరించుకునే పరిస్థితులు కూడా లేని దుస్థితి నెలకొనడం నిజంగా దురదృష్టకరం... విమోచన దినమా విలీన ప్రక్రియ అనే మీమాంసను ఇప్పటికి కొనసాగిస్తూ ప్రభుత్వాలు సాగిస్తున్న కార్యక్రమాల తీరు ప్రశంసనీయమా అనేది ప్రశ్నగానే మిగిలింది...

మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

అజరామరమైన భారత స్వాతంత్ర సంగ్రామం లో అలుపెరుగని పోరాటం చేసిన పోరుగడ్డ ఈ తెలంగాణ వీరుల గడ్డ. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వేచ్ఛ వాయువులు పిలుస్తస్వాతంత్ర దినోత్సవాన్ని సంబరంగా వేడుకలు చేసుకుంటూ జరుపుకుంటుంటే నేటి ఈ తెలంగాణ గడ్డ ఇంకా సాయుధ పోరాటంలోని గడపాల్సి వచ్చింది అనేది నేటి తరంలోని చాలామంది ప్రజలకు తెలియని పచ్చి నిజం. బ్రిటిష్ వారు మన దేశాన్ని ముక్కలు ముక్కలుగా విభజించాలని కుయుక్తితో ఆనాడు 414 సంస్థానాలుగా ఉన్న దేశాన్ని 414గా ముక్కలుగా స్వాతంత్రం ప్రకటించి తమ కుటిల నీతిని మరోసారి నిరూపించుకున్నారు తెల్లదొరలు. ఆనాడు నిజాం కబంధహస్తాల్లో ఉన్న హైదరాబాద్ అంటే నేటి తెలంగాణ రాష్ట్రాన్ని భారత్లోనే విలీనం చేయాలని తెలంగాణ జాతి అంతా నడుము కట్టి చేయి చేయి కలిపి పోరాటం చేసిన రోజులు అలాగే ఆ పోరాటంలో వీర మరణం పొందిన యోధులకు నివాళులర్పించాలి. నాటి తెలంగాణ సాయుధ పోరాటం అంటే స్వాతంత్ర పోరాటం ఘట్టాలలో తెలంగాణలో ఆంధ్రాకి సరిహద్దుగా ఉన్న ఈ మధిర ప్రాంతం తన పోరాట పటిమతో ఖ్యాతి గడించింది. నాటి స్వాతంత్ర పోరాటంలో దక్కన్ సర్దార్ గా పేరుగాంచిన జమలాపురం కేశవరావు రావెళ్ల జానకి రామయ్య మల్లెం వెంకట రామారావు బొమ్మకంటి శంకర్రావు అటు చూస్తే దాశరథి రంగాచార్య అలాగే స్వామి రామతీర్థ లాంటి స్వాతంత్ర వీరులతోపాటు నల్లమల గిరిప్రసాద్ మంచికంటి రామకృష్ణారావు వాసిరెడ్డి సీతారామయ్య వంటి నాయకులు ఈ ప్రాంత ప్రజానీకాన్ని ముందుండి పోరాటానికి ఉసిగొల్పి స్వాతంత్రాన్ని సాధించారు. మధిర ప్రాంతంలో మిరియాల నారాయణగుప్త వట్టికొండ శ్యామలాంబ మీనవోలు గంగాధర్ రావు జమలాపురం కిషన్ రావు రామిశెట్టి రోశయ్య వంటి యువకులు ఎంతో ధైర్యంతో రజాకారుల ఆగడాలను అడ్డుకున్నారు. అల్లినగరం ఆంధ్ర కి సరిహద్దుగా ఉన్న గ్రామాన్ని అర్ధరాత్రి వేళ కాసిం రాజ్వి నీ అనుసరించేవాళ్లు ఇళ్లపై దాడి చేస్తూ నిర్దాక్షణంగా ఇళ్లకు నిప్పు పెడుతూ సామాన్య ప్రజలను నిట్ట నిలువుగా దోచుకున్నారు. అదేవిధంగా మీనవోలు గ్రామంలో ఇళ్లలో ఉన్న మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన రజాకార్ల సైన్యాన్ని సామాన్య మహిళలే కారము రోకలితో వారిపై మూకుమ్మడిగా దాడి చేసి ఇద్దరిని చంపివేశారు. దీంతో ఆగ్రహంతో రాజ్వీ తన సైన్యానికి కాల్చిపారేయండి అని ఆజ్ఞలతో ఆ గ్రామం పెద్దగా సామాన్య రైతులే తమ ప్రాణాలొడ్డి ఆ దుండగులపై తిరగబడిన వైనం ఆ క్రమంలో 9 మంది అమరులైన విషాద సంఘటన నేటి యువతకు తెలియదు. బోనకల్లు మండలంలో లక్ష్మీ మ్రపురం చిరునోముల కలకోట రాయన్నపాడు గ్రామాల్లో సామాన్య యువకులే ఆయా గ్రామాల్లో దళాలుగా ఏర్పడి సాయుధ రజాకార్ల సైనికులపై తిరగబడి వీరోచితంగా పోరాడి కొన్ని వందల మంది అమరులైన సంగతి చారిత్రక గాథ. ఇంతటి పోరాట కాలం ఎప్పుడో శతాబ్దాల క్రితం జరిగింది కాదు 1947 ఆగస్టు 15 నుండి అదే ఏడాది సెప్టెంబర్ 17 వరకు జరిగింది అంటే మీకు నమ్మకం కలగదు. ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో పేరుతో హైదరాబాద్ సంస్థానం నవాబు మీదికి ఇండియన్ మిలటరీని యాక్షన్ నిమిత్తం పంపడంతో ఒక్క గంట కూడా వారిపై పోరాడలేక నిజాం నవాబు తెల్ల జెండా చూపించి సర్దార్ పటేల్ కు మోకరిల్లి తెలంగాణ విలీనంపై సంతకం చేశాడు ఇదే రోజు. దాంతో అఖండ భారతావనిలో తెలంగాణ కూడా చేర్చబడింది. అంతటి చారిత్రాత్మక ఈ సెప్టెంబర్ 17న నేటి మన నాయకులు రకరకాల పేర్లతో తన యొక్క ప్రాముఖ్యతను మసకబారచటం ఎంతవరకు సబబు. నేడు తెలంగాణ ఆత్మగౌరవం పేరిట ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో కూడా మన ప్రాంతం యొక్క మన పూర్వీకులు యొక్క పోరాటాలను కనీస మాత్రం స్మరించుకోకపోవడం శోచనీయం. ఇకనైనా పార్టీలతో సంబంధం లేకుండా తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారు




## ఏఎంసీ లో ప్రత్యేక తనిఖీ బృందం సమావేశం

మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో మార్కెట్ యార్డులు, కోల్డ్ స్టోరేజీలు చెక్‌పోస్టుల ద్వారా రవాణా అయ్యే వివిధ రకాల సరుకుల వ్యాపార కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షి ంచేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక తనిఖీ బృందం బుధవారం మధిర లోపర్యటించింది. స్థానిక ఏఎంసీ కార్యాలయంలోచైర్మన్ బండారు నరసింహారావు జిల్లా మార్కెటింగ్ అధికారి రత్నం సంతోష్ కుమార్ సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని కోల్డ్ స్టోరేజీ యజమానులు మరియు మిర్చి వ్యాపారులతో మార్కెట్ నిబంధనలు, మార్కెట్ ఫీజు చెల్లింపు మరియు ట్రేడింగ్ లైసెన్సుల ప్రాముఖ్యతపై చర్చించారు. మార్కెట్ కమిటీ పరిధిలో మిర్చి వ్యాపారం నిర్వహించే ప్రతి వ్యాపారి మరియు కోల్డ్ స్టోరేజీ యజమాని నిబంధనల ప్రకారం తప్పనిసరిగా ట్రేడింగ్ లైసెన్స్ పొందాలని చైర్మన్ బండారు నరసింహారావు సూచించారు. ట్రేడింగ్ లైసెన్సులు పొందడం ద్వారా వ్యాపార కార్యకలాపాలను చట్టబద్ధంగా నిర్వహించడంతో పాటు, మార్కెట్ కమిటీ ఆదాయాన్ని పెంపొందించేందుకు మరియు మార్కెట్ ఫీజు లీకేజీని అరికట్టేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మిర్చి వ్యాపారులు కోల్డ్ స్టోరేజీ యజమానులు ట్రేడింగ్ లైసెన్సులు తీసుకోవడానికి అంగీకరించారు.

## మధిర స్విమ్మర్స్ ఆధ్వర్యంలో అన్నదానం.

మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఏడాది నిర్వహించే వినాయక విగ్రహా ప్రతిష్ట అన్న వితరణ కార్యక్రమం లో భాగంగా మధిర స్లిమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్న వితరణ కార్యక్రమాలు నిర్వహించారు...మధిర పట్టణంలో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకునిఅధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి మట్టి వినాయకుడిని ఏర్పాటు చేశారు. పర్యావరణ హితమైన మట్టి వినాయకుడిని ఏర్పాటు చేయడంతో పాటు నిమజ్జన వేడుకల సందర్భంగా అన్నదానం నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని వెలివెల శ్రీధర్, ఎన్ఎస్ఆర్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు పర్యవేక్షి ంచారు. చేపడుతున్న సామాజిక, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను పలువురు అభినందించారు. అనంతరం స్వామివారి ని ఊరేగిస్తూ నిమజ్జన కార్యక్రమానికి తరలించారు. అసోసియేషన్ సభ్యులతోపాటు పట్టణానికి చెందిన పలువురు పాల్గొన్నారు.



## ఎన్నారై వితరణతో విద్యార్థులకుసైకిళ్ళ పంపిణీ

మధిర సెప్టెంబర్ 16 ప్రభాతవార్త



మండల పరిధిలోని నాగవరప్పాడు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విన్నపం మేరకు స్పందించిన మాజీ తానా అధ్యక్షులు, ఎన్నారై ఫౌండేషన్ నిర్వాహకులు తాళ్లూరిజయశేఖర్ కుమార్తె భావన స్పందించారు. 8 సైకిలను వితరణగా అందించడంతో బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం పురం సంగారావు ఆధ్వర్యంలో ..కాంప్లెక్స్ హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి..చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అండగా నిలుస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థుల కోసం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండర్ అధ్యక్షులుబయ్యన బాబురావు, తాళ్లూరి జయశేఖర్,సమన్వయకర్త బండి నాగేశ్వరరావు, పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ముచ్చునాగమణి ఉప సర్పంచ్ తోక వీరస్వామి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముదిగొండ మండల వ్యవసాయ అధికారిగా వడిత్య నాగేశ్వరరావు

ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :

ముదిగొండ మండల వ్యవసాయ శాఖ అధికారిగా వడిత్య నాగేశ్వరరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అందే ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతులకు అవసరమైన వ్యవసాయ సలహాలు, సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలోని రైతుల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వడిత్య నాగేశ్వరరావు తెలిపారు.

## ఖానాపూరంలో భూముల రీసర్వే పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**సర్వే ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్న జేసీ**

**రైతులతో మాట్లాడి వివరాల సేకరణ**

ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 16:




ముదిగొండ మండలం ఖానాపూరం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీసర్వే ప్రక్రియను జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పరిశీలించారు. రీసర్వే జరుగుతున్న తీరును పరిశీలించిన ఆయన తహసీల్దార్ రవికుమార్, సర్వే సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రీసర్వేకు సంబంధించిన ప్రక్రియ, భూముల వివరాల నమోదు, సర్వేలో ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో జాయింట్ కలెక్టర్ చర్చించారు. అనంతరం గ్రామంలోని రైతులతో మాట్లాడి భూముల రీసర్వేకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి అభిప్రాయాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కళ్యాణి, రెవెన్యూ సిబ్బంది, సర్వే బృందం సభ్యులు పాల్గొన్నారు.

# పోరాటాల పురిటి గడ్డ బోనకల్





## ఉద్యమకారులను నైజాంపాలకులు

## నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడిన ఉద్యమకారులు

## ఒకే చితిపై ఏడుగురి దహనం

## నేటికీ ప్రతిపల్లెలో కనిపించే అమరత్వపు జాడలే.

**బోనకల్, ప్రభాతవార్త**

పగలనక, రేయనక పేద ప్రజలతో కట్టుబానిసలుగా పనిచేయించుకొని పట్టెడన్నం పెట్టడానికి కూడా చేతులు రాని నైజాం నవాబులు, భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా తుపాకిపట్టి తరిమికొట్టిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి 65 ఏళ్లు నిండాయి. భారతదేశానికి ఆగష్టు 15 1947 స్వాతంత్ర్యం వచ్చిన హైద్రాబాద్ కి స్వాతంత్ర్యం రాలేదు. నైజాం ప్రభువు మీర్ ఉస్మాన్ అలిఖాన్ తెలంగాణలో 8 జిల్లాలను, స్వతంత్ర రాజ్యంగా ప్రకటించుకొని పరిపాలన చేస్తున్నాడు. నైజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా కమ్యునిస్టు పార్టీ పిలుపు మేరకు ఉద్యమకారులు తెలంగాణ సాయుధ రైతాంగం పోరాటం సాగించటంతో 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించింది. ఈ పోరాటంలో భూమి, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన మహా ఉద్యమం దాటికి నైజాం ప్రభుత్వం తోక ముడిచింది. దేశ స్వాతంత్ర్యాల కోసం ప్రాణాలు పణంగా పెట్టిన యోధులకు జోహార్లు అర్పిస్తు నాటి తెలంగాణ ఉద్యమకారుల స్మృతులను తెలుసుకుందాం....

### నైజాం నవాబు నిరంకుశ పాలనకు ఎదురొడి పోరాడిన ఉద్యమకారులు

బాంచన్ నీ కాళ్లు మొక్కుతా దొర... అన్న అమాయక ప్రజలు నిరంకుశ పాలనకు నిరసించి నైజాం నవాబు పాలకులకు వ్యతిరేకంగా మరతుపాకులు చేతభూమి అధిక వడ్డీల పేరుతో గ్రామీణ ప్రాంతాల రైతాంగ దోపిడి వ్యవస్థపై కమ్యూనిష్టుపార్టీ పిలుపుతో ఆంధ్ర మహాసభ సాక్షి గా ఉద్యమం మొదలైంది. తెలంగాణ దోపిడి దారులైన భూస్వాములు, దొరలకు అండగా నిలిచిన నైజాం నవాబు పాలకులకు నూకలు చెల్లేదాక పోరాటే దీక్షగా ప్రదర్శించి తెలంగాణ వీరుల సాయుధ పోరాటం మహోన్నమైంది. నాటి వరంగల్ జిల్లాలోని అంతర్గర్భమైన నేటి ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం చిరునోముల గ్రామానికి చెందిన సాయుధ పోరాట యోధుడు క్రీ.శే. లు రావెళ్ల జానకీరామయ్య ఆంధ్రమహాసభ జిల్లా అధ్యక్షుడిగా, కమ్యునిస్టు పార్టీ కార్యదర్శిగా వ్యవహరించేవాడు. ఇతని నాయకత్వంలో గోవిందాపురం, లక్షీ ్మపురం, తూటికుంట్ల, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, ప్రొద్దుటూరు, సీతానాగరం, బ్రాహ్మణ పల్లి, రాయన్నపేట గ్రామాలకు చెందిన యువకులను ఉద్యమకారులుగా తీర్చిదిద్దారు. వీరిలో లక్షీ ్మపురానికి చెందిన మల్లెల వెంకటేశ్వర్లును దళ కామెండర్గాను, గోవిందాపురానికి చెందిన తమ్మారపు గోవిందు, చూండూరు నరసింహారావు, జోనలగడ్డ రామయ్య ప్రజానాయకులుగా నియమించుకొని ఆదేవిధంగా దళ కామాండర్ ఆధ్వర్యంలో దళ సభ్యులుగా ఇదే గ్రామానికి చెందిన యువకులైన రావూరి వెంకటరామయ్య, మల్లెల విశ్వనాథం, తమ్మారపు భద్రయ్య, తమ్మారపు మస్తాన్, చూండూరి కృష్ణమూర్తి, ఉమ్మనేని ఆదినారాయణ, తుల్లూరి రత్తయ్య, తుల్లూరి శంకరయ్య, కొంగర నర్సయ్య, ఆకిన వెంకటరాములు, నల్లమల్ల గోపయ్య, మందడపు బుచ్చయ్య, పారుపల్లి జోగయ్య, పారుపల్లి పుల్లయ్యలతో పాటు, గాదే మాధవరెడ్డి, గాదే నారాయణరెడ్డి, గాదే పిచ్చిరెడ్డి, పైడిపల్లి జోగయ్య, కొంగర అచ్చయ్య, బోడేపూడి శేషయ్య, కటారి రామకోటయ్య, నిమ్మతోట జగ్గయ్య, కిలారి దశరదరామయ్య, తమ్మారపు పెద్దమదారు, తమ్మారపు హుస్సేన్, తమ్మారపు మోతీవీరయ్య, కారంగుల సైదులు, తాళ్లపల్లి రాములు, మోతారపు రామచంద్రయ్య, పొన్నం అనంతరామయ్య, తాతా సీతరామయ్యలు ఉన్నారు. వీరందరు కూడా మడమ తిప్పకుండా నిజాంపాలకులకు వ్యతిరేకంగా తుపాకుల ద్వారా పోరాటాలు నిర్వహించి వందలాది ఏకరాల భూములను, భూస్వాముల దగ్గర రైతుల దగ్గర అక్రమం దోచుకోని నిల్వ ఉంచిన దాన్యం పేద ప్రజలకు పంచిపెట్టి నైజాం సైన్యంపై దాడులు చేసి నిజాం వెన్నులో ఒనుకు పుట్టించారు. వీరి పోరాటం కృష్ణాజిల్లా వత్సవాయి క్యాంపుగా ఏర్పాటు చేసుకొన్న ఉద్యమ కారులకు కొరియర్లుగా ఏసుపోగు జక్కరయ్య, కొత్తపల్లి కృష్ణమూర్తి, తమ్మారపు వెంకటకోటయ్య, నిమ్మతోట సీతయ్య, పెంట్యాల శేషయ్యతో పాటు మరికొందరు యోధులు తెలంగాణ సాయుధ పోరాట యోధులకు సహాయ సహకారాలు అందించారు. తెలంగాణ ప్రాంతంలో ఉద్యమాలు ఉధృతం చేశారు. వీరే కాకుండా సాయుధ తెలంగాణ పోరాటం జిల్లాలో ఉన్నత దశకు చేరుకొన్న సమయంలో విరోచిత రక్తదర్పనం గావించారు. జిల్లాలో నాటి నైజాం అనుకూల రజాకారనూకల దురంతాలు వేలాది ప్రజల నిర్బంధాన్ని చవిచూసిన చరిత్ర వందల సంఖ్యలో పోరాటయోధుల నెత్తిటిధారలు పోసిన అమరత్వపు జాడలు నేటికీ ప్రతి పల్లెల్లో కనిపించే దృశ్యాలే.

### ఒకేచితిపై ఏడుగురి దహనం

తెలంగా రైతాంగ సాయుధ పోరాటాన్ని అంతమొందించాలని శికంతో నైజాంనవాబు రజాకారులు ఉమ్మడిగా ఉద్యమకారులపై దాడి చేసి ఎంతో మందిని మట్టుపెట్టారు. అయినా తెలంగాణ సాయుధ పోరాట వీరులు వారి సైన్యానికి తలవంచకుండా ఈ పోరాటంలో నైజాం సైన్యాన్ని హతమర్చిరు. సాయుధ పోరాట యోధుల సమాచారం తెలపాలంటూ అనేక గ్రామాల్లో అనేక మంది అమాయక ప్రజలను తుపాకులతో కాల్చిచంపిన సంఘటనలు. దానిలో భాగంగానే ఆళ్లపాడుకు చెందిన యలమందల చంద్రయ్య, మందా అచ్చయ్య, వల్లాపురానికి చెందిన గొర్రెముచ్చుల అజరయ్య, మద్ది రాములు, మడుపల్లి వీరాస్వామి, సామినేని గోపయ్య రేపల్లెవాడకు చెందిన తమ్మినేని బుచ్చయ్య లను, కొత్తపల్లి కృష్ణమూర్తిని, తమ్మారపు వెంకటకోటయ్యలను పట్టుకొని చిత్రహింసలు పెట్టి రేపల్లెవాడ ఊరిబయట ఒక్కొక్కరిని కాల్చుకుంటు తుపాకులకు బలిచేశారు. వీరిలో తమ్మారపు వెంకటకోటయ్యను, కొత్తపల్లి కృష్ణమూర్తిలను బందించి సాయుధ పోరాట యోధుల సమాచారం తెలియజేయాలని చిత్రహింసలకు గురిచేస్తు వారి ద్వార సమాచారం రాబట్టే ప్రయత్నంలో నైజాం సైన్యం కళ్లుగప్పి ప్రాణాలు కాపాడుకొని ఉద్యమకారుల ప్రాణాలు కాపాడారు. రేపల్లెవాడ నుంచి నిజాం తూపాకులకుబలైన ఏడుగురి శవాలను గుర్రలతో ఈడ్చుకుంటు ఉద్యమ కారుల గ్రామమైన గోవిందాపురం తీసుకొచ్చి ఊరిబయట మంగళిగుట్టపై ఒకేచితిపై వేసి ప్రజల కళ్ళేదుట దహనం చేశారు. ఎవరైన ఉద్యమ కారులకు సహకరిస్తే ఇదే గతి పడుతుందని ప్రజలను ఎచ్చెరికలు జరిచేశారు.

# రామయ్య భూముల్లో ఆక్రమణలపై కొరఢా

## పురుషోత్తమపట్నంలో అక్రమ నిర్మాణాల తొలగింపు

## 25లోగా ఇళ్లు ఖాళీ చేయాలని అధికారుల హెచ్చరిక





**భద్రాచలం, సెప్టెంబరు 16(ప్రభాతవార్త):**

భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి భూముల పరిరక్షణలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్లోని ఎటపాక మండలం పురుషోత్తమపట్నంలో దేవస్థానానికి సంబంధించిన భూముల్లో ఇటీవల ఏర్పడిన అక్రమ గృహ నిర్మాణాలపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. దేవస్థాన కార్యనిర్వహణ అధికారి కె. దామోదరరావు ఆధ్వర్యంలో బుధవారం దేవస్థాన సిబ్బంది అక్కడికి వెళ్లి నిర్మాణాలను పరిశీలించారు.

దేవస్థాన భూముల్లో ఇళ్లు నిర్మించుకున్న వారికి పరిస్థితిని వివరించడంతో పలువురు స్వచ్ఛందంగా తమ నిర్మాణాలను తొలగించుకున్నారు.

అయితే అక్కడ ఖాళీగా ఉన్న మరికొన్ని ఇళ్లను ఎటపాక పోలీసు, రెవెన్యూ సిబ్బంది సమక్షంలో దేవస్థానం సిబ్బంది తొలగించారు. దీంతో కొంత కాలంగా భద్రాద్రి రామయ్య భూముల్లో సాగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు ప్రారంభమైనట్లైంది.

మిగిలిన ఇళ్లను తొలగించుకునేందుకు కొంత సమయం ఇవ్వాలని పలువురు ఆక్రమణదారులు అధికారులను కోరారు. దీనిపై స్పందించిన పోలీసులు, రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో గడువు ఇచ్చారు. ఈ నెల 25వ తేదీలోగా తమ ఇళ్లను స్వచ్ఛందంగా తొలగించు కోవాలని స్పష్టం చేశారు. గడువులోగా నిర్మాణాలను తొలగించకపోతే అధికారులే వచ్చి తొలగించే చర్యలు చేపడతామని హెచ్చరించారు.

రాష్ట్ర విభజన అనంతరం పురుషోత్తమపట్నం ఏపీ పరిధిలోకి వెళ్లడంతో భద్రాచలం దేవస్థానానికి చెందిన భూముల పరిరక్షణ అంశం సుదీర్ఘకాలంగా చర్చనీయాంశంగా మారింది. ఈ భూముల్లో గతంలోనూ ఆక్రమణలు, నిర్మాణాలపై వివాదాలు తలెత్తాయి. గతంలో దేవస్థానం అధికారులు న్యాయపరమైన పోరాటాలు చేస్తూ భూముల పరిరక్షణకు చర్యలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి.

ఇటీవలి కాలంలో మళ్లీ నిర్మాణాలు వెలుస్తున్నాయన్న సమాచారంతో దేవస్థానం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.

2025, 2026లోనూ పురుషోత్తమపట్నంలోని దేవస్థాన భూముల్లో అక్రమ నిర్మాణాలపై పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. రామయ్య మాన్యం భక్తుల ఆస్తి మాత్రమే కాదు.. ఆలయ పరంపరకు సంబంధించిన ధార్మిక వారసత్వం. అందుకే దేవస్థాన భూముల పరి రక్షణపై భక్తుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఆక్రమణలు పునరావృతం కాకుండా భూములను నిరంతరం పర్యవేక్షి ంచాలని భక్తులు కోరుతున్నారు.

అటు దేవస్థానం, ఇటు ఏపీ రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ముందుకు సాగితే భూముల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఈ నెల 25వ తేదీ గడువు నేపథ్యంలో మిగిలిన నిర్మాణదారులు స్వచ్ఛందంగా ఇళ్లు తొలగిస్తారా.. లేక అధికారులు తదుపరి చర్యలు చేపడతారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# హైవే ఆక్రమణలపై అధికారుల మౌనం!

## కబ్జాలు.. అక్రమ వసూళ్ల ఆరోపణలపై స్పందన లేదు..

## ప్రమాదాలు జరుగుతున్నా చలించని యంత్రాంగం..

## వాహనదారుల ఇబ్బందులు పట్టించుకోని అధికారులు

## చర్యల కోసం ప్రజల ఎదురుచూపులు.కమిషనర్ తీరుపై విమర్శలు





**కొత్తగూడెం సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా పట్టణం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్గా మారిన నాటి నుంచి రహదారుల వెంట కబ్జాలు మరింత విస్తరించాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులపై బడ్డీకొట్లు, కూరగాయల దుకాణాలు, ఇతర తాత్కాలిక వ్యాపారాలు విస్తరించడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది.

### జాతీయ రహదారిపైనే ఆక్రమణలు

కొత్తగూడెం పట్టణంలోని పోస్టఆఫీస్ నుంచి ఖమ్మం వైపు వెళ్లే జాతీయ రహదారి ఆక్రమణలకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. రహదారికి ఇరువైపులా బడ్డీ కొట్లు, కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడంతో రహదారి వెడల్పు తగ్గిపోతున్నదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి జాతీయ రహదారి పరిధిలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండాల్సి ఉండగా.. అక్కడే వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతుండటంతో పరిస్థితి విరుద్ధంగా మారింది. దుకాణాల ముందు వాహనాలను నిలిపివేయడం, రహదారి అంచుల వరకు వ్యాపార సామగ్రిని ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు.

### రద్దీ వేళ నరకయాతన

ఉదయం, సాయంత్రం రద్దీ సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంటోందని వాహనదారులు చెబుతున్నారు. ఒకవైపు వేగంగా రాకపోకలు సాగించే వాహనాలు.. మరోవైపు రహదారిపైకి వచ్చిన దుకాణాలు, కూరగాయల బండ్లు, నిలిపి ఉంచిన వాహనాలతో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అంటున్నారు. రోడ్డుపైకి అకస్మాత్తుగా వచ్చే వాహనాలు, దుకాణాల వద్ద గుమిగూడే ప్రజల కారణంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

### అక్రమ వసూళ్ల ఆరోపణలు.. స్పందన ఏది?

హైవే పరిధిలో రహదారి స్థలాన్ని వినియోగించుకుంటున్న వ్యాపారాల విషయంలో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎవరి అనుమతులతో రహదారి పక్కన వ్యాపారాలు కొనసాగుతున్నాయి? ప్రభుత్వ స్థలాన్ని వినియోగించుకునేందుకు అనుమతులు ఉన్నాయా? ఉంటే వాటి నిబంధనలు ఏమిటి? అనే ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ఆక్రమణలు, వసూళ్ల ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ నిర్వహించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

### కార్పొరేషన్గా మారినా మారని పరిస్థితి,కమిషనర్ తీరుపై విమర్శలు:

కొత్తగూడెం పట్టణం మున్సిపాలిటీ నుంచి కార్పొరేషన్గా మారడంతో పట్టణ అభివృద్ధి వేగవంతమవుతుందని ప్రజలు ఆశించారు. అయితే మరోవైపు ప్రధాన రహదారులపై ఆక్రమణలు పెరుగుతున్నాయన్న ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయి. కార్పొరేషన్ స్థాయి పెరిగినప్పటికీ రహదారుల ఆక్రమణల విషయంలో యంత్రాంగం తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణ ప్రణాళిక, ట్రాఫిక్ నియంత్రణ, ఆక్రమణల తొలగింపు వంటి అంశాల్లో సమన్వయంతో చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిశ్శబ్దంగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆక్రమణల సమస్యపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ మున్సిపల్/కార్పొరేషన్ అధికారులు తగిన స్థాయిలో స్పందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రమాదాలు జరుగుతున్నాయని, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నా కమిషనర్ స్థాయిలో సమస్యపై దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

### ప్రమాదం జరిగిన తర్వాతే మేల్కొంటారా?

ఆక్రమణల కారణంగా ట్రాఫిక్కు ఆటంకం ఏర్పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు చెబుతున్నారు. ఒక పెద్ద ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. రహదారులపై ఆక్రమణలు తొలగించడం, ట్రాఫిక్కు ఆటంకం కలిగించే వ్యాపారాలను క్రమబద్ధీకరించడం, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం, రహదారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరమని ప్రజలు పేర్కొంటున్నారు.

### ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా?

ప్రధాన రహదారిపై ఆక్రమణలతో వాహనదారులు పడుతున్న ఇబ్బందులు, ప్రమాదాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత శాఖలు సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హైవే అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్, ట్రాఫిక్ పోలీసులు కలిసి రహదారి పరిధిని పరిశీలించి ఆక్రమణలను గుర్తించాలని కోరుతున్నారు. కబ్జాలు పెరుగుతున్నా.. ఫిర్యాదులు వస్తున్నా.. ప్రమాదాలు జరుగుతున్నా.. అధికారులు ఎప్పుడు స్పందిస్తారన్నదే ఇప్పుడు కొత్తగూడెం ప్రజల ప్రశ్న. కనీసం ఇప్పటికైనా యంత్రాంగం కదిలి హైవేను ఆక్రమణల నుంచి కాపాడి, వాహనదారులకు సురక్షి తమైన రాకపోకలకు మార్గం సుగమం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం... ఈ "గ్రంథాలయం"

## శిథిలావస్థలో జూలూరుపాడు గ్రంథాలయ భవనం

## పూర్తిగా దెబ్బతిన్న భవనం

## స్లాబు, గోడలు, కిటికీలు








**జూలూరుపాడు, ప్రభాతవార్త,**

ఎన్నో ఏళ్ల నాడు ఏర్పాటు చేసిన జూలూరుపాడు శాఖా గ్రంథాలయం నిరక్ష్యాన్లికి నిదర్శనంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, విజ్ఞానం, పోటీ పరీక్షలపై అవగాహన పెంచడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయి. పుస్తకాలు చదివేందుకు ప్రశాంతమైన వాతావరణం, దినపత్రికలు, పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉండేలా చేయాల్సిన గ్రంథాలయాలు నేడు నిరక్ష్యాన్లికి గురవుతున్నాయి. దీనికి నిదర్శనంగా నిలుస్తోంది జూలూరుపాడు గ్రామంలోని శాఖా గ్రంథాలయ భవనం దుస్థితి. 1997లో అప్పటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర భారీ మరియు మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అప్పటి సుజాతనగర్ ఎమ్మెల్యే దివంగత రామిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా నూతనంగా గ్రంథాలయ భవన నిర్మాణంబ్తోపాటు ప్రారంభోత్సవం చేశారు. ఆరాటి నుంచి ఏళ్ల తరబడి గ్రంథాలయ భవనం మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. భవనం స్లాబ్ పూర్తిగా దెబ్బతిని, వర్షా కాలంలో కురుస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయం నెలకొంది. భవనం పైకప్పు పరిస్థితి ఆందోళనకరంగా మారగా, కిటికీలు పూర్తిగా ధ్వంసమైపోయాయి. గోడలు, తలుపులు, ఇతర నిర్మాణ భాగాలు కూడా దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో భవనం పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పుస్తకాల మధ్య ఉండాల్సిన విద్యార్థులు..

### ప్రమాదం అంచున

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి విద్యార్థికి ఇంట్లో చదువు కునే అనుకూల వాతావరణం ఉండకపోవచ్చు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు గ్రంథాలయమే చదువుకు ప్రధాన ఆధారం. ముఖ్యంగా పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధవ ుయ్యే నిరుద్యోగులకు గ్రంథాలయాలు ఎంతో ఉప యోగపడతాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్య ర్థులకు దినపత్రికలు, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, వివిధ పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉండటం ఎంతో అవసరం. అయితే భవనమే ప్రమాదకరంగా మారితే విద్యార్థులు, నిరుద్యోగులు అక్కడికి వచ్చి చదివే పరిస్థితి ఎలా ఉంటుందని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### గ్రామీణ యువతకు గ్రంథాలయం ఒక అవకాశ వేదిక

గ్రంథాలయం అంటే కేవలం పుస్తకాలు భద్రపరిచే గది కాదు. అది గ్రామీణ యువతలో విజ్ఞానాన్ని పెం పొందించే కేంద్రం. పుస్తక పఠనంతో విద్యార్థుల్లో ఆలో చనా శక్తి, భాషా పరిజ్ఞానం, సాధారణ జ్ఞానం పెరుగు తాయి. పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లేందుకు అవస రమైన సమాచారాన్ని అందించడంలో గ్రంథా లయాలు కీలకంగా ఉంటాయి. పట్టణ ప్రాంతాల్లో ప్రైవేటు స్టడీ సెంటర్లు, డిజిటల్ లైబ్రరీలు, కోచింగ్ సెంటర్లు అందు బాటులో ఉంటాయి. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు అలాంటి అవకాశాలు పరిమితంగానే ఉంటాయి. అందుకే ప్రభుత్వ గ్రంథాలయాలే వారికి ప్రధాన ఆధారం.

### శిథిల భవనం.. శిథిలమవుతున్న ఆశలు

ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాల కోసం వేలాది మంది యువత పోటీ పడుతుంటే.. మరోవైపు వారికి అందు బాటులో ఉండాల్సిన గ్రంథాలయ భవనం ఇలా శిథిలా వస్థకు చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. స్లాబ్ కూలే పరిస్థితిలో ఉన్న భవనంలో విద్యార్థులు కూర్చొని చదవడం ప్రమాదకరమే. కిటికీలు లేకపోవడం, భవనం శిథిలావస్థలో ఉండటం, సరైన నిర్వహణ లేకపోవడం వంటి సమస్యలు గ్రంథాలయ భవిష్యత్తుపై ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భవనాన్ని పరిశీలించి, ప్రమాదకర పరిస్థితులను తొలగించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### కొత్త భవనం నిర్మించాలి

గ్రంథాలయ భవనాన్ని కేవలం తాత్కాలికంగా మరమ్మతులు చేయడం కాకుండా అవసరమైతే పూర్తి స్థాయిలో పునర్నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. విశాలమైన పఠనశాల, సరిపడా వెలుతురు, గాలి వచ్చేలా కిటికీలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, పోటీ పరీక్షల పుస్తకాలు, దినపత్రికలు వంటి కనీస వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు. గ్రామీణ యువత భవిష్యత్తుకు బాటలు వేసే ఈ గ్రంథాలయాన్ని నిరక్ష ్యంల్ల చేయకుండా జ్ఞాన కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికుల వ్యక్తం చేస్తున్నారు

### అధికారుల దృష్టి ఎప్పుడు?

స్లాబ్ కురుస్తున్నా.. కిటికిలు పూర్తిగా ధ్వంసమైనా.. భవనం శిథిలావస్థకు చేరినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే భవనం పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి శిథిల భవనానికి శాశ్వత పరిష్కారం చూపడంతోపాటు, చుట్టూ ప్రహరీ, ఆహ్లాదకర వాతావరణ కలిగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని పినపాక నియోజకవర్గ ఈఆర్ఓ, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు మండలంలోని సమితి సింగారంలో ఓటర్ల నమోదు కేంద్రాన్ని తనిఖీ చేసిన అనంతరం, మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలోఆయన మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా, అనర్హుల పేర్లు జాబితాలోకి రాకుండా ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు అందజేసే నోటీసుల రసీదులను తప్పనిసరిగా యాప్‌లో నమోదు చేయాలని అన్నారుఈ సమావేశంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో శ్రీకాంత్, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఎన్నికల విభాగం అధికారులు అనూష, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ల ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రారంభం

**.అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

అశ్వాపురం మండలంలో చేయూత పెన్షన్లకు సంబంధించి ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైంది.ఇందులో భాగంగా గొందిగూడెం గ్రామపంచాయతీలో ఎంపీడీవో జి. ముత్యాలరావు ఆధ్వర్యంలో లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చేయూత పెన్షన్లకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంతో పాటు, దరఖాస్తుల్లో నమోదైన వివరాలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారు. లబ్ధిదారుల కుటుంబ పరిస్థితులు,నివాస వివరాలు,సంబంధిత అర్హత ప్రమాణాలు తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.ఫీల్డ్ వెరిఫికేషన్ ద్వారా అర్హులైన వారికి న్యాయం జరగడంతో పాటు,అనర్హులు పథకాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో జి.ముత్యాలరావు మాట్లాడుతూ ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేసి,అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.గ్రామస్థాయిలో అధికారులు నిర్వహిస్తున్న పరిశీలనకు ప్రజలు సహకరించాలని కోరారు.

## తుమ్మలచెరువును యుద్ధ ప్రాతిపదికన గోదావరి జలాలతో నింపాలి

**మారెళ్లపాడు మోటార్లు సిద్ధంగా ఉన్నా నీటి విడుదలలో ఎందుకీ జాప్యం? నీటి కోసం ఆయకట్టు రైతుల అగచాట్లు అధికార యంత్రాంగం తక్షణమే స్పందించాలి పీఏసీఎస్ నెల్లిపాక మాజీ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి**

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 16;**

గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పుడే మారెళ్ళ పాడు ద్వారా తుమ్మల చెరువు ను నింపాలని,మారెళ్ళ పాడు మోటార్లు ట్రయిల్ రన్ వేసి పది రోజులు దాటినా తుమ్మలచెరువు నింపకపోవడం వలన ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతన్నారని,చెరువులో ప్రస్తుతం నీరు తక్కువగా ఉండటంతో మూడు కాలువలకు సరిపడా నీరు అందక రైతులు సాగునీటి కోసం రేయింబవళ్లు నీళ్ల కోసం కాలువల చుట్టూ తిరుగుతూ నానా అవస్థలు పడుతున్నారని పీఏసీఎస్ నెల్లిపాక మాజీ అధ్యక్షులు మర్రి మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తుమ్మలచెరువుకు గోదావరి జలాలను తరలించేందుకు మారెళ్లపాడు వద్ద మోటార్లు సిద్ధంగా ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయడంలో అధికార యంత్రాంగం ఎందుకు జాప్యం చేస్తోందో అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. అన్నీ సిద్ధంగా ఉన్నప్పటికీ నీటి విడుదల విషయంలో కాలయాపన చేయడం వల్ల చివరకు నష్టపోయేది రైతన్నలేనని అన్నారు. ఒకవైపు చెరువులో నీటి నిల్వలు తగ్గిపోతుండగా.. మరోవైపు ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఇదిగో నీళ్లు..అదిగో నీళ్లు అంటూ అధికారులు కాలయాపన చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు సాగునీరు అందించేందుకు మారెళ్లపాడు నుంచి తుమ్మలచెరువుకు నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, నీటి విడుదల కోసం రైతులు మరోసారి పోరాటం చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. రైతుల సమస్యపై ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించాలని కోరారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి మారెళ్లపాడు వద్ద సిద్ధంగా ఉన్న రెండు మోటార్లను వెంటనే ఆన్ చేసి, యుద్ధ ప్రాతిపదికన తుమ్మలచెరువును గోదావరి జలాలతో నింపాలని మర్రి మల్లారెడ్డి డిమాండ్ చేశారు. తుమ్మలచెరువులో తగినంత నీరు నిల్వ ఉంటేనే మూడు కాలువల పరిధిలోని ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు.రైతుల సాగును దృష్టిలో పెట్టుకుని అధికారులు ఇకపై ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, తుమ్మలచెరువు నింపే ప్రక్రియను అత్యవసరంగా చేపట్టాలని ఆయన ఆయకట్టు రైతుల తరఫున ప్రభుత్వాన్ని కోరారు.

## ఈ నెల 17 నుంచి ప్రభుత్వ ఐటిఐ, ఏటీసీలో వాకిన్ అడ్మిషన్లు

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**



మణుగూరు ప్రభుత్వ ఐటిఐ/ఏటీసీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు 4వ విడత వాకిన్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఓ. సారంగపాణి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాటాడుతూ.. ఐటిఐలోని మెకానిక్ డీజిల్ ట్రేడ్‌తో పాటు ఏటీసీలోని వివిధ ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు చెప్పారు.ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చని, కొత్తగా దరఖాస్తు చేసుకోని వారు సైతం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు వచ్చి ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 17 నుంచి 22వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 11 గంటల లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకుహాజరుకావాలన్నారు. పి నపాక నియోజకవర్గ పరిధిలోని విద్యార్థిని, విద్యార్థులు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## గొందిగూడెంలో ఘనంగా జల మహోత్సవ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

గొందిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రజల సమక్షంలో జల్ జీవన్ మిషన్ - జల మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ శాఖ ఏఈ కిషోర్ మరియు సిబ్బంది పాల్గొని గ్రామ ప్రజలకు తాగునీటి శుద్ధత,నీటి నాణ్యత, శుద్ధమైన నీటి వినియోగం, నీటిని పరిశుభ్రంగా నిల్వ చేసుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మిషన్ భగీరథ ద్వారా గ్రామానికి అందుతున్న తాగునీటి నాణ్యత, శుద్ధతతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీటి ప్రాధాన్యతను వివరించారు. నీటిని వృథా చేయకుండా సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె.గంగయ్య,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### అశ్వాపురంలో ఘనంగా వరల్డ్ బార్బర్స్ డే వేడుకలు.

**అశ్వాపురం,ప్రభాతవార్త,సెప్టెంబర్ 16:**

వరల్డ్ బార్బర్స్ డే సందర్భంగా అశ్వాపురం మెయిన్ రోడ్డులోని మమత బ్రదర్స్ హెయిర్ స్టైల్స్ షాపు ఎదుట నాయి బ్రాహ్మణ సేవా సంఘం అశ్వాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో ఐదవ వరల్డ్ బార్బర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయి బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తొలుత నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవమైన వైద్య నారాయణ ధన్వంతరి చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులు అర్పించారు. అనంతరం నాయి బ్రాహ్మణ సంఘం లోగోతో కూడిన మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు. అశ్వాపురంలో గత 50 సంవత్సరాలుగా బార్బర్ షాప్ నిర్వహిస్తున్న సీనియర్ సంఘ నాయకులు చింతిర్యాల సీతారాములు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరసవల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సెప్టెంబర్ 16ను వరల్డ్ బార్బర్స్ డేగా ప్రపంచవ్యాప్తంగా గుర్తిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో బార్బర్లు ప్రధానంగా హెయిర్ కటింగ్‌కు సంబంధించిన సేవలు అందిస్తున్నప్పటికీ,వారి సేవలను ప్రపంచం గుర్తించిందన్నారు. భారతదేశంలో నాయి బ్రాహ్మణులు అనాదిగా సమాజ సేవలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారతెదితరులు పాల్గొన్నారు.




## నేరాలకు దూరంగా ఉండాలి

**మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**



మణుగూరు సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు బుధవారం మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డిఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, నేరాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవనం సాగించాలని డీ ఎస్పీ వారిని హెచ్చరించారు. ముఖ్యంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలు, అసాంఘిక శక్తులతో సంబంధాలు పెట్టుకుంటే ఉక్కుపాదంతో అణచివేస్తామని తేల్చిచెప్పారు. పాత నేరస్థుల కదలికలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని, తేడా వస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అన్నారు .అందరూ నేరాలకు స్వస్తి చెప్పి ప్రశాంత జీవనం సాగించాలని సూచించారు. అనంతరం పాత నేరస్థుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచేందుకు వీలుగా, కౌన్సెలింగ్ కు హాజరైన షీటర్లందరి నుంచి పోలీసులు వేలిముద్రలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ పాటి నాగబాబు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబోదరునికి భక్తిశ్రద్ధలతో పూజలు



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16**

:మణుగూరులో గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్వామివారికి శోధషోపచార ముఖ్యాంగంగా ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ పాటి నాగబాబు, తాసిల్దార్ అద్దంకి నరేష్ పాల్గొని లంబోదరునికి భక్తిశ్రద్ధలతో అర్చనలు జరిపారు. పోలీస్ కుటుంబ సభ్యులు విశేష సంఖ్యలో హాజరై విఘ్నేశ్వరుని సేవించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మణుగూరు మండలం అశోక్ నగర్‌లోని గణపతి మండపంలో కొలువైన సిద్ధి వినాయకుని తాసిల్దార్ అద్దంకి నరేష్, సీఐ పాటి నాగబాబు, డిడి రామారావు, ఆర్ ఐ భాస్కర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప ప్రాంగణం దైవచింతనతో, భక్తిపరవశంతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీల నిర్వాహకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ అనే వ్యక్తికి బుధవారం పలువురు దాతలు రూ. 12,000 ఆర్థిక సాయం అందజేశారు. అతని ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ఈ మొత్తాన్ని అందజేసినట్లు దాతలు తెలిపారు. సాయం లయన్స్ క్లబ్ సభ్యులు బి. వెంకటేశ్వరావు రూ. 5 వేలు, మారెమల్ల నాగేశ్వరావు రూ. 5వేలు, మణుగూరు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొబ్బల వెంకటప్పయ్య రూ.1000లు ముత్తంశెట్టి నాగేశ్వరావు రూ. 1000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యాపారస్తులతో పాటు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొన్నారు




# మారుమూల పల్లెల్లో వైద్య సేవలకు మిషన్ వాక్ అండ

**ఇల్లందు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**

మారుమూల గ్రామాలు, గిరిజన తండాల్లో వైద్య సేవలు అందక ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు అండగా నిలవడమే లక్ష్యంగా మిషన్ వాక్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తోందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవి బాదావత్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో మిషన్ వాక్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న వైద్య సేవలు, అవగాహన కార్యక్రమాలు, బాధితులకు అందిస్తున్న సహాయ సహకారాల గురించి డాక్టర్ రవి వివరించారు. బ్రెయిన్ స్ట్రోక్,



పక్షవాతం, ప్రమాదాల కారణంగా శరీరక కదలికలు కోల్పోయిన వారికి ఫిజియోథెరపీ, పునరావాస చికిత్స అత్యంత అవసరమని చెప్పారు. త్వరలో ఖమ్మంలో మిషన్ వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సేవలను ప్రారంభించి గ్రామీణ, గిరిజన ప్రాంతాల బాధితులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, గిరిజన తండాలో అవసరమైన బాధితులను గుర్తించి వారికి వైద్య సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పేదలు, గిరిజనులు, వికలాంగులకు వైద్యపరంగా అండగా నిలుస్తున్న మిషన్ వాక్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంతాలకు వైద్య సేవలు మరింత చేరువ కావడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో మిషన్ వాక్ సేవలను మరింత విస్తరించి అవసరమైన ప్రతి బాధితుడికి వైద్య, పునరావాస సేవలు అందించేందుకు కృషి కొనసాగిస్తామని డాక్టర్ బాదావత్ రవి తెలిపారు.

## ఇల్లందు లో ప్రైవేట్ ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు

### విబి దయాగ్నొస్టిక్ సెంటర్ సీజ్

**ఇల్లందు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



జిల్లాలో ప్రైవేట్ వైద్య సంస్థల్లో నిబంధనల అమలుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామదాస్, పీసీపీఎన్‌డీటీఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందు మండలంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్ల రిజిస్ట్రేషన్ పత్రాలు, అనుమతులు, రోగుల రికార్డులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం నిర్వహించాల్సిన ప్రమాణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పరిశీలనలో కొన్ని సంస్థల్లో నిబంధనల ఉల్లంఘనలు, అవసరమైన అనుమతుల లోపాలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న విబి దయాగ్నొస్టిక్ సెంటర్‌ను అధికారులు సీజ్ చేశారు. గుర్తించిన లోపాలపై సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేసి, చట్టపరమైన చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. తనిఖీలకు సంబంధించిన పూర్తి నివేదికను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సమర్పించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, దయాగ్నొస్టిక్ సెంటర్లు క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం, ఇతర సంబంధిత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పల్లె బిడ్డల ప్రతిభ

### నలుగురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు కైవసం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**



మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతంలో పుట్టి పెరిగిన నలుగురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మకమైన నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభను కనబరిచి ఎంబీబీఎస్ సీట్లు సాధించి తమ సత్తా చాటుకున్నారు. పరిమిత వసతులు, ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ కష్టపడి చదివి వైద్య విద్యలో ప్రవేశం పొందడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకున్న విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించారు. వైద్య వృత్తిలో స్థిరపడాలనే లక్ష్యంతో నీట్ పరీక్షకు సన్నద్ధమై మంచి ప్రతిభను కనబరిచారు. ఫలితంగా ఎంబీబీఎస్ సీట్లు సాధించి తల్లిదండ్రుల కలను సాకారం చేశారు. బేతాళపాడు గ్రామపంచాయతీ గొల్లగూడెం గ్రామానికి చెందిన మార్కు, నిర్మల దంపతుల కుమారుడు అణిత వంశీ 1 నుంచి ఐదవ తరగతి వరకు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించాడు. బేతాళపాడు గ్రామ పంచాయతీ పంతులు తండాకు చెందిన మాలోతు భీమా, సుజాత దంపతుల కూతురు మానస గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 4 వరకు విద్యను అభ్యసించింది. ఒకే గ్రామానికి చెందిన వీరు ఇద్దరు విద్యార్థులు ఒకేసారి ఎంబీబీఎస్ సీట్లు సాధించడం విశేషం కాగా, గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. పాపకొల్లు గ్రామానికి చెందిన రోకటి రమేష్ (రాము) కుమార్తె రోకటి సుష్మ ఎంబీబీఎస్ సీటు సాధించి గ్రామ ఖ్యాతిని చాటింది. కరివారిగూడెం గ్రామ పంచాయతీ తవిసిగుట్ట తండాకు చెందిన మాన్ సింగ్, మాధవి దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ ప్రతిభను చాటి ఎంబీబీఎస్ సీటు సాధించాడు. నిరుపేద కుటుంబాలకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎంబీబీఎస్ వైద్య విద్యను చదివేందుకు సీట్లు సాధించటంతో ఆ కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియగా, గ్రామస్తులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. భవిష్యత్తులో వైద్యులుగా రాణించి పేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని విద్యార్థులు పేర్కొన్నారు.

## వినాయకుడి మండపాల్లో భక్తిశ్రద్ధలతో అన్నదానం

### అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్

**ఇల్లందు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఇల్లందు పట్టణంలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆయా మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, వినాయకుడికి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం భక్తులు, స్థానికులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పట్టణంలోని 19వ వార్డు సిక్కుల బజార్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రథమ పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే ప్రజలకు సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. వినాయక చవితి వేడుకలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు. గణపతి మండపాల వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమాలు భక్తులతో పాటు నిరుపేదలకు కూడా ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవ కమిటీలు నిబంధనలు పాటిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు సీఐ తాటిపాముల సురేష్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏ టు జెడ్ శ్రీను, అయిత సత్యం, అంజి, మంగల్, వైభవ్, ఐత సాయి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అవమానించే వ్యాఖ్యలు సరికాదు

### హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులకు ఫిర్యాదు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఆయనను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ పుస్తకం రచించడం సరికాదని మాల మహానాడు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు హమారా ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ చరిత్ర, సామాజిక ఉద్యమాలు, రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పోషించిన కీలక పాత్రను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరమని నాయకులు పేర్కొన్నారు. కోట్లాది మంది ప్రజలు గౌరవించే అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలను సహించబోమన్నారు. హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, వివాదాస్పద పుస్తకాన్ని వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ గౌరవాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. మాల మహానాడు ఇల్లందు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజు, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమలాకర్, కార్యదర్శి అబ్బూరి సునీల్, జాయింట్ సెక్రటరీలు చెన్నమల్ల రామకృష్ణ, మంద శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## గణితంలో విద్యార్థుల వెనుకబాటు!

### ఏఎక్స్ఎల్ ప్రోగ్రామ్ ఎక్కడ..?

### వర్క్‌బుక్స్ ఎందుకు అందలేదు..?

### డీఈఓ ఆకస్మిక తనిఖీ.. బోధనపై ప్రత్యేక దృష్టికి ఆదేశం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):**

గణితంలో వెనుకబడిన విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారు మంచి ప్రావీణ్యత సాధించేలా కృషి చేయాలని ఎందుకోసం ఉపాధ్యాయులు పాటుపడాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి వాసంతి ఆదేశించారు. ఎంపీపీఎస్ కేటీపీఎస్ కాలనీ పాఠశాలలో విద్యార్థుల



అభ్యసన స్థాయిపై జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీలో పలు అంశాలను పరిశీలించారు. ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్‌తో కలిసి పాఠశాలను సందర్శించిన ఆమె బేస్‌లైన్ రిపోర్టును పరిశీలించారు. గణితంలో గుణకారాలు, భాగహారాలు చేయడంలో కొంతమంది విద్యార్థులు వెనుకబడి ఉన్నట్లు గుర్తించారు. విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రత్యేక బోధనపై దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. ఏఎక్స్ ఎల్ ప్రోగ్రామ్ ఇంకా ప్రారంభించకపోవడంపై వెంటనే కార్యక్రమాన్ని అమలు చేయాలని ఆదేశించారు. రెమెడీయేషన్ టైమ్‌టేబుల్, లైబ్రరీ రికార్డులతో పాటు ఎఫ్ఆర్ఎస్ లో ఉపాధ్యాయుల చెక్ఇన్ వివరాలను డీఈఓ పరిశీలించారు. కొంతమంది విద్యార్థులకు వర్క్‌బుక్స్ అందలేదని గుర్తించిన ఆమె.. ఆలస్యం లేకుండా వాటిని విద్యార్థులకు అందించాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. అనంతరం మూడో తరగతి బోధనను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన తీరును స్వయంగా గమనించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఈఓ.. నిర్ణయించిన మెనూను తప్పనిసరిగా పాటించాలని, విద్యార్థులకు నాణ్యమైన, తగిన పరిమాణంలో భోజనం అందేలా చూడాలని ప్రధానోపాధ్యాయురాలికి స్పష్టం చేశారు. పాఠశాలలో గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్ది విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎమ్మెల్యే సాబ్.. ఎల్ఎల్‌బి పాస్..!



**అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

ప్రజాప్రతినిధిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూనే.. మరోవైపు తన విద్యాభ్యాసాన్ని కొనసాగించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎలఎల్‌బీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ మేరకు బుధవారం విడుదల అయినా ఫలితాల్లో ఫస్ట్ ఇయర్ ఉత్తీర్ణులైనట్లు యూనివర్సిటీ ప్రకటించింది. ప్రజా జీవితంలో బిజీగా ఉంటూనే న్యాయ విద్యను అభ్యసించడం పట్ల నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో నిరంతరం పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం, అధికారులతో సమీక్షలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో నిత్యం బిజీగా ఉండే జారె ఆదినారాయణ. తన చదువును మాత్రం కొనసాగించారు. ఎలఎల్‌బీ తో ప్రజలకు సంబంధించిన చట్టపరమైన అంశాలపై మరింత అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే అనుచరులు పేర్కొంటున్నారు. ప్రజాప్రతినిధిగా పనిచేస్తున్న సమయంలో న్యాయ విద్యను అభ్యసించడం ద్వారా రాజ్యాంగం, చట్టాలు, ప్రజల హక్కులు, ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించుకోవ డానికి ఇది ఉపయోగపడుతుందని చెబుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు విద్యాభ్యాసాన్ని కొనసాగించడం అభినందనీయమని తెలిపారు.




## లక్ష్మి గణపతికి రూ.11 లక్షల విలువైన వెండి మకర తోరణం వితరణ

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, విజయ సాయి సెల్ వరల్డ్ అధినేత సీమకుర్తి జితేంద్ర అమృత దంపతులు రూ. 11 లక్షల విలువగల వెండి మకర తోరణాన్ని సమర్పించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సుమారు 4 కిలోల స్వచ్ఛమైన వెండితో, నిపుణులైన కళాకారుల చేత ప్రత్యేకంగా ఈ మకర తోరణాన్ని తయారు చేయించారు. అనంతరం ఆ వెండి మకర తోరణానికి యాగశాల నందు వేద పండితులచే జితేంద్ర అమృత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో స్వామి వారికి బుధవారం సమర్పించడం జరిగింది. ఈ వెండి మకర తోరణాన్ని ఆలయ కమిటీకి అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జితేంద్ర అమృత దంపతులను చిరు సన్మానం చేసి, వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. స్వామి వారి కృపతోనే తాము ఈ సేవ చేసుకునే భాగ్యం కలిగిందని, స్వామి వారికి మకర తోరణం సమర్పించడం ఎంతో సంతోషంగా, అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా జితేంద్ర దంపతులు తెలిపారు. దాతల దాతృత్వాన్ని ఆలయ కమిటీ, పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## వారపు సంతను సందర్శించిన వ్యవసాయ విద్యార్థులు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ విద్యార్థులు బుధవారం పట్టణంలో జరిగే వారపు సంతను సందర్శించారు. మార్కెట్‌లో విక్రయిస్తున్న వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు, వినియోగ వస్తువులు మరియు ఇతర వస్తువుల గురించి వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మార్కెట్‌లో లభించే వివిధ వస్తువుల రకాలు, ధరల పరిధి, నాణ్యత, నాణ్యతకు సంబంధించిన సమస్యలు, వివిధ బ్రాండ్లు, నకిలీ ఉత్పత్తులను గుర్తించే విధానాలు తదితర అంశాలపై వ్యాపారులతో చర్చించారు. అలాగే వస్తువుల కొనుగోలు ధర, విక్రయ ధర, వ్యాపారుల లాభ మార్జిన్లు, మార్కెట్‌కు వస్తువులు చేరే మూలాలు మరియు సరఫరా విధానం గురించి వివరాలను సేకరించారు. ఈ విద్యా పర్యటన కళాశాల డీన్ హేమంత కుమార్, ప్రొఫెసర్ ఐ కృష్ణ తేజల మార్గదర్శకత్వంలో నిర్వహించగా విద్యార్థుల్లో వ్యవసాయ మార్కెటింగ్‌పై అవగాహన, వ్యాపార దృక్పథంచ మార్కెట్ విశ్లేషణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడింది.



## విదేశీ పర్యటనకు ఎంపికైన ఎంఈఓ కృష్ణయ్యకు ఘన సన్మానం

**లక్ష్మీ మ్రదేవిపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**



తెలంగాణ విద్యాశాఖ ఆధ్వర్యంలో విదేశీ విద్యావిధాన అధ్యయనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీ మ్రదేవిపల్లి మండల విద్యాధికారి పెండేకట్ల కృష్ణయ్య ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో జడ్పీహెచ్ఎస్ చాతకొండలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ వివిధ దేశాల్లోని విద్యా పరిస్థితులు, బోధనా విధానాన్ని అధ్యయనం చేయడానికి విద్యాధికారులు, ఉపాధ్యాయుల బృందాలను విదేశాలకు పంపుతోంది. ఇందులో భాగంగా ఎంఈఓ కృష్ణయ్య సింగపూర్ లోని విద్యా విధానాన్ని పరిశీలించేందుకు శుక్రవారం (18092026) వెళ్లనున్నారు. వారం రోజుల పాటు అక్కడి పాఠశాలలు, విద్యాశాఖ కార్యాలయాలను పరిశీలించి బోధనా విధానాలు, పరిపాలనా అంశాలను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు. కృష్ణయ్య అశ్వారావుపేట, గుండాల, ఆళ్లపల్లి, లక్ష్మీ మ్రదేవిపల్లి మండలాలకు ఏకకాలంలో ఎంఈఓగా బాధ్యతలు నిర్వర్తిస్తూ చక్కని పనితీరు కనబరిచారు. పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకుని జిల్లా కలెక్టర్, డీఈఓల ప్రశంసలు పొందారు. ఆయన ఎంపికపై మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవం




**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ క్షౌరవృత్తిదారుల దినోత్సవం (బార్బర్స్ డే) ను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమిటీ సభ్యులు, మహిళలు, యువకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కుదురుపాక నిర్మల, నాయకులు కొలిపాక వెంకటేశ్వర్లు, మార్కాపురి నరసింహారావు, వల్లోజి రమేష్, మాడుగుల నాగరాజు, కడియాల పుల్లయ్య, మండల అధ్యక్షుడు కడియాల శ్రీను, పెద్దవరపు కృష్ణార్జునరావు, మాడుగుల నరేష్, శేషాద్రి రాములు, కడియాల మణి, సీతారాములు, నాగేశ్వరరావు, బుచ్చిబాబు, దయాకర్, మధు, హరీష్, నాగరాజు, లక్ష మ్రయ్య, రాంబాబు, ఆనందరావు, వెంకన్న, సతీష్, నరేష్, సురేష్, హరికృష్ణ, నరసింహారావు, నరేష్, కృష్ణ, కిరణ్, ప్రేమ్, సైదులు, కిషోర్, మహిళలు లక్ష్మి మ్ర, ఉమ, శ్రీలత, జీవిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాయి బ్రాహ్మణుల దినోత్సవం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 16 ప్రభాత వార్త :**



ప్రపంచ నాయి బ్రాహ్మణుల దినోత్సవ వేడుకలను నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కులవృత్తిదారులకు కార్పొరేట్ తరహాలో సెలూన్ ఏర్పాటు చేసుకొనుటకు కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్పొరేట్ తరహాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇతర కులస్తులు సెలూన్ ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల నాయి బ్రాహ్మణులు కులవృత్తిని నమ్ముకుని జీవించే వారికి నష్టం జరుగుతుందని, తమ కులవృత్తిని కాపాడాలని ప్రభుత్వం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం కోశాధికారి నిదానపు మధు, మండల గౌరవ అధ్యక్షులు పరిటాల శోభనాద్రి, తరిగొప్పల వేణు, అవునూరి వీరభద్రం, మండలంలోని నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

### బీజేపీ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి

**చుంచుపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16:**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీ నుంచి పాల్వంచ వరకు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో అమరులయ్యారని, వారి త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం నైజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొంది భారతదేశంలో విలీనమైందని, అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ కు నివాళులర్పించారు. సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకపోతే బీజేపీ శ్రేణులు ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా ఎగరవేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ జాటోత్ వెంకన్న నాయక్, కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి మ్ర, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాకేష్ బాబు, యువ మోర్చా అధ్యక్షుడు మోహన్ కృష్ణ, గిరిజన మోర్చా అధ్యక్షురాలు స్వాతి, రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, కార్యాలయ కార్యదర్శి దురిశెట్టి కుమార్, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి పై బిఆర్ఎస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలు తగదు

**మేకల మల్లిబాబు యాదవ్**

*కామేపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త) :*

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనేక సంచలనాత్మక నిర్ణయాలతో పాలన చేస్తుంటే, ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామో అన్న భయం తో ప్రభుత్వ కీలక నేతలను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని, దానిలో భాగంగా రెవిన్యూ వ్యవస్థలో ప్రక్షాళన చేస్తూ ప్రజలకు అతి చేరువవుతున్న రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఈ వ్యాఖ్యలను పొంగులేటి ముఖ్య అనుచరులు, డిసిసిబి డైరెక్టర్,మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్



తీవ్రంగా ఖండించారు.కామేపల్లి మండలం పండితాపురం లో బుధవారం జరిగిన పార్టీ కార్యకర్తలు, పొంగులేటి అభిమానుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సెంటిమెంట్ ద్వారా అధికారంలోకి వచ్చిన గత టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని ధ్వంసం చేయడం జరిగిందని, 58,59 జీవోలను కొత్తగా ప్రవేశపెట్టి ఎక్కడ ఖాళీ భూములు ఉంటే ఈ జీవో ను ఉపయోగించి టిఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు చేశారని, రూ.1,25,000 కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయంగామారిందని,టిఆర్ఎస్ పార్టీ వారికి ఏటీఎం గా మారిపోయిందని, ధరణి పేరుతో గ్రామంలో రెవిన్యూ వ్యవస్థను నిర్వీర్యపరచడం జరిగిందని, ధరణి పేరుతో పట్టాలు ఇవ్వకుండా అతి కఠినమైన నిర్ణయాలతో, భూ రిజిస్ట్రేషన్లు జరగలేదని, ఎంతో లోప భూయిష్ఠంగా ఉన్న ధరణి స్థానంలో అతి సులభంగా సామాన్యులు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి వీలుగా భూభారతి ని ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రజలందరికీ పారదర్శకమైన పరిపాలన అందడంతో జీర్ణించుకోలేక, కనీసం అసెంబ్లీకి వచ్చి రాష్ట్ర పరిస్థితులను సభా దృష్టికి తీసుకురాలేని ప్రతిపక్ష నాయకుడు ఉండడం దురదృష్టమని వ్యాఖ్యానించారు.ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనివ్వనని ఛాలెంజ్ చేసి, మాట ఇచ్చిన విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేనియెడల వారికి తగురీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంటుందని, మీరు ఎంత జిమ్మిక్కులు చేసినా మళ్లీ వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రుక్కి తండా పంచాయతీ బాధ్యులు గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బాదావత్ నాగరాజు,వడ్డెర సంఘం మండల అధ్యక్షులు, దేరంగుల తిరపయ్య, బండి ఉపేందర్, తురక బిక్షం మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య,పగిడిపల్లి రాములు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 లోగా బోనస్ కోసం రైతులు ఆన్లైన్ చేసుకోవాలి

**ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే బోనస్ వర్తిస్తుంది**

**ఏవో బి.తారా దేవి**

*కామేపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం లో వరి పంట వేసిన రైతులు బోనస్ కోసం ఈనెల 17 లోగా ఆన్లైన్ చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య తారా దేవి బుధవారం కోరారు.ప్రభుత్వ సూచనల మేరకు బీపీటీ 5204, ఆర్ ఎన్ఆర్ 15048, హెచ్ఎంటి సోనా, డబ్ల్యూ జి యల్ 44 ( సిద్ది ), కేఎన్ఎం 1638, కేఎన్ఎం 7715,జై శ్రీరామ్ విత్తనాలను సాగు చేసిన రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన షాపు వద్దకు వెళ్లి రసీదు చూపి వారితో ఆన్లైన్ చేయించాలని కోరారు.ఆన్లైన్ చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం ఇచ్చే బోనస్ వర్తిస్తుందని తెలిపారు.సొంత వడ్లను వేసుకున్న వారు ఇతర రైతుల వద్ద,బయట జిల్లాలో, కేవీకే ల వద్ద కొనుగోలు చేసిన వారు విత్తన షాప్ ల వద్ద కా కుండా,ఎక్కడ కొనుకున్న రైతులు బిల్ లేకుండా ఇంకా ఎక్కడ అయినా పైన తెలిపిన 7 రకాలు వేసిన వారు



మాత్రమే సెల్ఫ్ డిక్లరేషన్ 100 రూపాయలు బాండ్ పేపర్ మీద రాసి,పాసుబుక్, ఆధార్ కార్డు జిరాక్స్ జత పరిచి ఏఈవో లకు ఇస్తే ఆన్లైన్ చేస్తారని తెలిపారు.రైతులకు బిల్ ఉంటే 100 బాండ్ పేపర్ అవసరం లేదని కొనుగోలు చేసిన షాపు డీలరే ఆన్లైన్ చేస్తారని తెలిపారు.బిల్ లేని వారికి మాత్రమే ఏఈవో లు ఆన్లైన్ చేస్తారని ఏవో తారా దేవి తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మహాత్మ జ్యోతిరావు పూలే వైరా విద్యార్థినులు

*వైరా సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)*

జిల్లాస్థాయి కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన వైరాలోని కె.



విశ్వం కళాశాలలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థినులు డి. త్రివేణి, తపస్వినిలను రీజనల్ కోఆర్డినేటర్ రాంబాబు, ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయులు అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి అభినందనలు

*వైరా సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకు చెందిన బక్క రాములు-సావిత్రి దంపతుల కుమారుడు బక్క సందీప్ నీట్లో ర్యాంకు సాధించి హైదరాబాద్లోని నోవా మెడికల్ కాలేజీలో మెడికల్ సీటు సంపాదించిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అభినందించారు.రాంపూడి రోశయ్య నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో బక్క సందీప్ను ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి మెడికల్ సీటు సాధించడం అభినందనీయమని, సందీప్ భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాంపూడి రోశయ్య, వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, 16వ వార్డు కౌన్సిలర్ రావమంటి బలరామయ్య, 17వ వార్డు కౌన్సిలర్ బత్తుల సుమతి, రాంపూడి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## శిథిలావస్థకు చేరుకున్న సీతారాంపురం పంచాయతీ కార్యాలయం

**నిధులు మంజూరి కోసం నిరీక్షణ**

**నూతన కార్యాలయం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి**

**గ్రామ సర్పంచ్ మూడు కిషోర్**

*కారేపల్లి సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త)*

సింగరేణి మండలం సీతారాంపురం గ్రామపంచాయతీ కార్యాలయం స్లాబ్ పై పెచ్చులు పడిపోతుండడంతోపాటు వర్షం వస్తే కురుస్తుండడంతో నేడు శిథిలావస్థకు చేరుకున్న మరమ్మత్తులకు నిధులు లేకపోవడంతో నూతన పాలకవర్గం అనేక ఇబ్బందులు పడుతున్న తీరుకు నిదర్శనం. ప్రభుత్వం నూతన పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి నిధులు మంజూరి కోసం స్థానిక ప్రజలు నిరీక్షిస్తున్న తీరు. వివరాలు ఇలా ఉన్నాయి.





మండల పరిధిలోని సీతారాంపురం పంచాయతీ భవనం ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగింది. అయితే స్లాబ్ ఇనుపరాడ్ తుప్పు పట్టి పడిపోయే పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో వర్షం కురియనిచోట పంచాయతీ రికార్డులు సామాన్లు ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ విషయమై గ్రామ సర్పంచ్ మూడు కిషోర్ మాట్లాడుతూ నూతన పంచాయతీ కార్యాలయం ఏర్పాటుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. నూతనంగా సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత బస్వాపురం లక్షా నలభై వేల రూపాయలతో పైపులైను విద్యుత్ మోటారు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్థానిక ప్రజలు త్రాగునీటి సమస్య తలెత్తకుండా చేపట్టామన్నారు . మిషన్ భగీరథ నీరు సరఫరా నిలిచిపోతే గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శాంతినగర్ వద్ద వాటర్ పైప్ లైన్ కు మరమ్మత్తులు చేయడంతో పాటు సుమారు 80 వేల రూపాయల వ్యయంతో మూడు విద్యుత్ మోటర్లు ఏర్పాటు చేశామన్నారు.13 లక్షల రూపాయల వ్యయంతో సిసి నిర్మాణాలు పూర్తి చేసినట్టు తెలిపారు వరద నీరు రహదారులపై నిల్వ ఉండకుండా కచ్చా కాలువలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు.

## గణపతి మండపం వద్ద మహా అన్నదానం

*కారేపల్లి,సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):*

సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డు(రామలింగాపురం)లో వినాయక నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన గణపతి మండప ప్రాంగణంలో బుధవారం మేకల రాంబాబుఉమా దంపతుల వితరణగా మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ముందుగా మండపంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు.పరిసర గ్రామాల నుంచి వందలాది మందికి పైగా భక్తులు తరలివచ్చి పాల్గొని స్వామి వారిని దర్శించుకొని,అన్న,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అన్నప్రసాద దాత కుటుంబ సభ్యులు మేకల మానస,మోనిక, రిష్విత కృష్ణ,గ్రామ పెద్దలు,యవత, గణేష్ నవరాత్రి ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల వైద్య సమస్యలపై ఏఐటీయూసీ ప్రత్యేక దృష్టి

## సింగరేణి ప్రధాన ఆసుపత్రి

## సీఎంఓతో సమస్యలపై చర్చ

**సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

కార్మికుల ఆరోగ్యం, మెరుగైన వైద్య సేవల కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తోందని సత్తుపల్లి ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సింగరేణి ప్రధాన ఆసుపత్రిని సందర్శించినఆయనఅక్కడ చికిత్స పొందుతున్న సత్తుపల్లి ఏరియాకు చెందిన కార్మికులను పరామర్శించారు. చికిత్స పొందుతున్న కార్మికుల వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కొని వారికిఅందుతున్న వైద్యం, వైద్య పరీక్షలు, చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకుని, అవసరమైనమెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా అవసరమైన సందర్భాల్లో ఆలస్యం లేకుండా ఉన్నత వైద్య సేవల కోసం హైదరాబాద్‌కు రెఫర్ చేయాలని కోరారు. అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారిని కలిసి కార్మికుల వైద్య సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సింగరేణి కార్మికులకు అందుతున్న వైద్య సేవలను మరింతమెరుగుపరచాల్సిన అవసరం ఉందని వివరించారు. ముఖ్యంగా సత్తుపల్లి డిస్పెన్సరీలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను సీఎంఓ దృష్టికితీసుకెళ్లారు. కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా డిస్పెన్సరీలో అవసరమైన సదుపాయాలు కల్పించాలని సుధాకర్ కోరారు. చిన్నపాటి సమస్యల కోసం కూడా కార్మికులు ఇబ్బందులు పడకుండా స్థానికంగానే సాధ్యమైనంత మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర, తీవ్రమైన అనారోగ్య పరిస్థితుల్లో మాత్రం ఉన్నత వైద్య కేంద్రాలకు రెఫరల్ ప్రక్రియను వేగవంతం చేయాలనికోరారు. ఏఐటీయూసీ నాయకులు వివరించిన సమస్యలను ముఖ్య వైద్యాధికారి సానుకూలంగా విన్నారు. సత్తుపల్లి డిస్పెన్సరీతో పాటు కార్మికుల వైద్య సేవలకు సంబంధించిన సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, పిట్ కార్యదర్శి కమల్, నాయకులు సురేందర్‌రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.






# తామరచెరువు ,బేతుపల్లి, చెరువులను పరిశీలించిన అధికారులు

## గణనాథుల నిమజ్జనాలపై చైర్ పర్సన్, సీఐ ,కమీషనర్ లు పరిశీలన

**సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**



గణేష్ నవరాత్రుల్ల అనంతరం గణనాథులను నిమజ్జనం చేయడానికి మున్సిపాలిటీ పరిధిలోని తామర చెరువును, బేతపల్లి, చెరువులను మున్సిపల్ చైర్పర్సన్, మహమ్మద్ రెహానా కమల్ పాష, కమిషనర్ కె నరసింహ, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి లు బుధవారం పరిశీలించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మండపాల్లో ఏర్పాటు చేసిన గణనాథులు నవరాత్రులు పూజలందుకొని చివరి రోజునఊరేగింపుగా వెళ్లి పై చెరువుల్లో నిమజ్జనం చేస్తుంటారు. గణనాథు లను నిమజ్జనం చేసే సమయంలో ప్రశాంత వాతావరణంలోభక్తులకు ఎవరికి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు, నీటిపారుదల, పోలీస్, శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నారు. పై చెరువులను పరిశీలించిన వారిలో నేటిపారుదల శాఖ డీఈలు సతీష్, మరియన్న, విద్యుత్ శాఖ ఏఈ శరత్, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, బండారు శరత్, విరివాడ అపర్ణ నాగభూషణం, పలువురు కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆర్టీసీ బస్సులు ఆపాలి

## నిరసన వ్యక్తం చేసిన సిబ్బంది

**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రిక్వెస్ట్ బస్సు స్టాప్ ఏర్పాటుచేసినా బస్సులు ఆపడం లేదని బుధవారం ఆసుపత్రి సిబ్బంది రహదారి పైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల నుండి ఆసుపత్రికి వచ్చే సిబ్బంది రోగులకు ఆసుపత్రి ఎదుట ఆర్టీసీబస్సులు ఆపకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డిపో మేనేజర్ కు తమ సమస్యను పలుమార్లు వివరించామని వారు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బస్సులు ఆపి సిబ్బందికి ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలని ఆదేశించారని, అయినప్పటికీ బస్సులు ఆస్పత్రి ఎదుట ఆగకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. డిపో మేనేజర్ తక్షణమే స్పందించి ఆసుపత్రి ఎదుట బస్సు ఆపేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.




# నాలుగు చక్రాల బండ్లు (తోపుడి బండ్లు) వితరణ

**కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్యాం తినగర్లో ఖమ్మం పాటి నాగేశ్వరి (దివ్యాంగురాలు) పెన్షన్ మీదే జీవనం సాగిస్తుండగా ఆర్థికంగా అండ ఉండటం కోసం చిరు వ్యాపారం చేసుకోవటానికి తోపుడు వితరణంగా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా బతులపల్లిలోని పోతిని సుశీలకు తోపుడు బండిని అందజేశారు. గత నెలలో ఎకం ఫౌండేషన్ వారి సహాయంతో 50 డ్యూయల్ డెస్క్ బెంచెస్ ను అందజేశారు. కొన్ని పాఠశాలలను సందర్శించి టీచర్లకు కొన్ని సూచనలను చేశారు. కొన్ని పాఠశాలలో సమస్యలను తెలుసుకొని ఆ పాఠశాలలో సమస్యల పట్ల సుముఖత వ్యక్తం చేయడం జరిగింది. వాచ్చునాయక తండా, జిడిపి పల్లి, కలాలివాడ, జడ్.పి.హెచ్.ఎస గర్ల్స్ హై స్కూల్, బత్తులపల్లి ఎంపీపీ ఎస్ హై స్కూల్ సందర్శించి బెంచెస్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉయ్యూరి శ్రీవ్యాల్, ఉయ్యూరి శత్రుఘ్నుడు, రామలక్ష్మి మ్మ, కల్లూరు స్ఫూర్తి ఫౌండేషన్ కమిటీ సభ్యులు మరియు లబ్ధిదారులు స్థానిక వివిధ హోదాలో ఉన్న ప్రముఖులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ పార్టీ అభిమాని అంత్య క్రియల్లో పాల్గొన్న సండ్ర

**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**



పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామానికి చెందిన బన్నే మణికంఠ బోన్ కాన్సర్ తో భాధపడుతూ బుధవారం మృతిచెందాడు. ఇటీవలే తన కోరికగా కేటీఆర్ తో మాట్లాడాలని కోరగా మాజీ ఎమ్యెల్యే సండ్ర వెంకట వీరయ్య చొరవతో చరవాణి ద్వారా వీడియో కాల్ మాట్లాడించటం జరిగింది. ఐతే కొన్ని రోజులకే బన్నే మణికంఠ మృతి గ్రామ ప్రజలకు, సండ్ర కి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మణికంఠ అంత్యక్రియల్లో సండ్ర పాల్గొన్నారు. సంతాపం తెలిపిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, మాజీ జడ్పీటీసీ చక్కిలాల మోహన్ రావు, గ్రామ అధ్యక్షులు మరకాల చంటి, సీనియర్ నాయకులు యలమర్తి శ్రీను, యలమర్తి రాంబాబు, మరకాల వెంకీ, ఇమ్మడి వెంకటేశ్వరావు, రొంటి రాము, తోట రామారావు తదితరులు ఉన్నారు.

# గణేష్ ఉత్సవాలకు విరాళాలు అందించిన దాతలు

## గణేష్ ని వద్ద ప్రత్యేక పూజలు

## చేసిన చైర్పర్సన్ దంపతులు

**సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలోని జేవియర్ పార్క్ ఎదురుగా శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 24వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగాప్రారంభమయ్యాయి. నవరాత్రి ఉత్సవాలను మున్సిపల్ చైర్పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ ను ఈ సందర్భంగా ఉత్సవ కమిటీఅధ్యక్షులు మందపాటి కేశవరెడ్డి, నిర్వాహకులు కొత్తూరు ప్రభాకర్ రావు, కూసం పూడి శ్రీనివాసరావు, తదితరులు సాదరంగా స్వాగతం పలికి చైర్పర్సన్ దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం చైర్పర్సన్ దంపతులు మహమ్మద్ రెహానా కమల్ పాష, ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తుల కోసం ఏర్పాటుచేసిన మహా అన్న ప్రసాదాన్ని ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ విగ్రహ దాత నరుకుల్లా కృష్ణారావు, తనయుడు సాయి హితేష్ తొలి రోజున అన్న ప్రసాదానికి రూ 30,000 రూపాయలు ప్రకటించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మందపాటి కేశవరెడ్డి అన్న ప్రసాదానికి రూ 50,000 రూపాయలు విరాళాన్ని, తాళ్లూరి సత్యనారాయణ దంపతులు సంధ్య, మహా అన్నప్రసాదానికి 20వేల116 రూపాయలు విరాళం ప్రకటించారు. విరాళాలు అందజేసిన దాతలకు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. శ్రీ గణేశ ఉత్సవ కమిటీ నిర్వాహకులు చలసాని సాంబశివరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, వంగర పద్మారావు, కంచర్ల సత్యం, గాదిరెడ్డి రాంబాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త**

ఖమ్మంలో బుధవారం జరిగిన తగరం రత్నశేఖర్ సుజాత దంపతుల కుమార్తె మనీషా స్నిగ్ధ కిరణ్ కుమార్ ల వివాహ వేడుకలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.



# చెరువులను నీటితో నింపి, తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

**తెలంగాణ రైతు సంఘం**

**రాష్ట్ర నాయకులు గుడవర్తి**

**నాగేశ్వరరావు డిమాండ్**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:**



పాలేరు ఆయకట్టు పరిధిలోని చెరువులను నీటితో నింపి సాగు, తాగునీటి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సకాలంలో సరిపడా వర్షాలు రాకపోవడంతో రైతులు సాగుచేసిన వేలాది ఎకరాల పంటలు నిలువునా ఎండిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే నేలకొండపల్లి మండలంలోని అనేక గ్రామాలలో వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు బావుల కింద సాగుచేసిన పంటలకు సైతం సాగునీరు సరిపోక నెర్రలుబారుతున్నాయన్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగుచేసిన పంటలు కళ్ళముందే ఎండిపోతుండడంతో రైతులు దిక్కుతోచక తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు 24 గంటల విద్యుత్ సరఫరాను నిరంతరాయంగా అందించడంలో కూడా అధికారులు తీవ్ర నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. విద్యుత్ సరఫరాలలో నెలకొన్న అంతరాయంతో పంటలకు సకాలంలో నీరందక ఎండిపోతున్నాయన్నారు. దీనికి తోడు ప్రభుత్వం ఎరువుల పంపిణీ కోసం నూతనంగా తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్ విధానం రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. వర్షాలు లేక అరకొరగా సాగుచేసిన పంటలకు సైతం సకాలంలో యూరియా ఇతర కాంప్లెక్స్ ఎరువులు అందకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పాలేరు ఆయకట్టు పరిధిలోని పాత కాలువ, నందిగామ బ్రాంచ్ కెనాల్ తో పాటు మంగాపురం మేజర్ కాలువకు కూడా నిరంతరాయంగా సాగునీరు అందించి చెరువులను నింపాలని తద్వారా సాగు, తాగునీటి సమస్యలను నివారించాలని, విద్యుత్ మోటార్లకు 24 గంటల కరెంటును నిరంతరాయంగా అందించి ఎండిపోతున్న పంటలను కాపాడాలని, యూరియా ఇతర ఎరువుల పంపిణీలో ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేయాలని, పాసుబుక్కుల ఆధారంగా రైతులకు ఎరువులను నేరుగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నేలకొండపల్లి మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, ఇంటూరి అశోక్, పగిడికత్తుల నాగేశ్వరరావు, రావెళ్ళ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## నిజాం నవాబులను తరిమిన గడ్డ తెలంగాణ గడ్డ

**తెలంగాణ సాయుధ పోరాటం**

**కమ్యూనిస్టులది ఐద్వారాష్ట కార్యదర్శి మల్లు లక్ష్మి**

**తిరుమలాయపాలెం ప్రభాత వార్త సెప్టెంబర్ 16.**



తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలల్లో భాగంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వీర వనితల స్ఫూర్తి యాత్ర తిరుమలాయపాలెం మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చేరుకున్న సందర్భంగా బహిరంగ సభ నిర్వహించడం జరిగింది ముందుగా యాత్రకు యర్ర దండు వారికి ఘన స్వాగతం పలికారు అనంతరం బహిరంగ సభకు దొండేటి సుగుణమ్మ అధ్యక్షత వహించారు ముందుగా అమరవీరుల స్థూపాలకి పూలమాలలు వేసి వారికి నివాళ్లులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లు లక్ష్మి మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల హక్కు అని నిజాం నవాబులకి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాక్రీ విముక్తి కోసం సాగిన మహోద్యమం కమ్యూనిస్టుల సొంతమని పది లక్షల ఎకరాల భూమిని పంచి పెట్టిన చరిత్ర కమ్యూనిస్టులదని ఈ పోరాటంలో నాలుగువేల మంది యోధులు చనిపోయారని వేలాది గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనని. కొంత మంది గిట్టని వారు దాన్ని వక్రీకరించి హిందూ ముస్లిం పోరాటం గా చిత్రీకరించటం బిజెపికి తగదని పేదోడి హక్కుల కోసం సాగిన పోరాటం అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి రాష్ట్ర నాయకురాలు కేఎల్ ఆశాలత జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి పద్మ మెరుగు రమణ రాష్ట్ర నాయకులు మాచర్ల భారతి నందిపాటి పావని వేగినాటి మంగతాయారు దొండేటి సుగుణమ్మ సర్పంచ్ కామల్ల సువార్త సర్పంచ్ ఆరంపుల వినోద సిపిఎం డివిజన్ కార్యదర్శి బండి రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బసీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పద్మనాభల సుధాకర్ రావు చల్లా వెంకటేశ్వర్లు దొండేటి నిర్మలావు దొడ్డలింగస్వామి చెల్లా వెంకటేశ్వర్లు పప్పుల చిన్ను ఉపేందర్ పప్పుల ప్రసాద్ కామల్ల సునీల్ వీరభద్రం తుళ్ళూరు నాగేశ్వరావు దామోదర్ రెడ్డి గోపోజురవి తదితరులు పాల్గొన్నారు

## తల్లాడలో ఘనంగా నాయీ బ్రాహ్మణల దినోత్సవ వేడుకలు

**ఆకట్టుకున్నమహిళల నృత్యా లు**

**తల్లాడ సెప్టెంబర్ 16 :ప్రభాతవార్త**



తల్లాడ టౌన్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ దినోత్స వాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం నారాయణపురం గ్రామం నుండి డీజే సాంగ్స్ తో మేళతాళాలతో కోలాట నృత్యాలతో మహిళలు యువకులు ర్యాలీగా బయలుదేరి తల్లాడ టౌన్ పురవీధులన్నీ కలియతిరిగారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయీ బ్రాహ్మణ సోదరులకు సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఆ సంఘం జిల్లా జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు పాల్గొని ఆయన మాట్లాడాతూ నాయీ బ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమం, సామాజిక అభివృద్ధికి కృషి చేయడంతో పాటు, సాంప్రదాయ వృత్తిని పరిరక్షించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, అప్పటికే ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో అన్ని రకాల సంక్షేమాలు జరుగుతున్నాయని, అదే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని మా నాయి బ్రాహ్మణ సంఘాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించేందుకు సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఆ సంఘం జిల్లా బాధ్యులు మునుగోటి వెంకటేశ్వర్లు, రావులపాటి వెంకటేశ్వర్లు, తల్లాడ నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు రాచమల్ల అబి, టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల పెద్దబ్బాయి, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రాసమల్ల అప్పారావు, ఉప్పెర్ల రామారావు ,టౌన్ సెక్రటరీ రాసమల్ల శివ, టౌన్ కోశాధికారి కన్నె దేవర కృష్ణతో పాటు, మిడికొండ వెంకటేశ్వర్లు, సోమనపల్లి సుబ్బారావు, మంచి కంటి రామారావు, రాఘవ, మండల సెక్రటరీ కన్నె దేవర రామకృష్ణ, పాల్గొన్నారు.

## గోపమ్మకు తూము నివాళులు

**తల్లాడ సెప్టెంబర్ 16 :ప్రభాతవార్త**

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో టీఆర్ఎస్ నాయకుడు బలవంతపు లోకేశ్వరావు తల్లి గోపమ్మ మృతి చెందారు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు విషయం తెలియగానే మాజీ సర్పంచ్ తుమ్ శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు



## క్షౌర వృత్తికి రక్షణ కల్పించాలి

**నాయీబ్రాహ్మణ సంఘం**

**పాల్వంచ, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :**

నాయీబ్రాహ్మణుల సంప్రదాయ క్షౌర వృత్తికి రక్షణ కల్పించి, ఆ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కోమరవెల్లి రవీందర్ ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ తరహా సెలూన్లు, బ్యూటీ పార్లర్ల విస్తరణతో సంప్రదాయ క్షౌర వృత్తి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ఈ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ బార్బర్స్ డే సందర్భంగా బుధవారం పాల్వంచలోని బీసీ అసోసియేషన్ హాల్‌లో పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉప్పెర్ల పుల్లారావు అధ్యక్షతన ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు కోమరవెల్లి రవీందర్, కె. మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణుల మూలపురుషుడిగా భావించే ధన్వంతరి వైద్యనాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయీబ్రాహ్మణ సంఘం జెండాను ఆవిష్కరించారు. పట్టణ, మండల ప్రాంతాలకు చెందిన సుమారు వంద మంది నాయీబ్రాహ్మణులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమరవెల్లి రవీందర్ మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు ఐక్యంగా, సామరస్యంగా ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. నాయీబ్రాహ్మణ కుటుంబాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ప్రజలు జననం నుంచి జీవితాంతం వివిధ సందర్భాల్లో నాయీబ్రాహ్మణుల సేవలను వినియోగించుకుంటున్నప్పటికీ, వారి జీవనోపాధికి తగిన భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ సెలూన్లు, బ్యూటీ పార్లర్ల పెరుగుదలతో సంప్రదాయ క్షౌర వృత్తిపై ఆధారపడిన చిన్న వృత్తిదారులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్న ఆయన, వారి ఉపాధి పరిరక్షణకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఉప్పెర్ల పుల్లారావు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు సంఘటితంగా ఉంటూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు దేవరకొండ శ్రీనివాసరావు, జంబల వెంకన్నతో పాటు పలువురు సంఘ నాయకులు, నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.




## తల్లాడ లో ఘనంగా రంగారావు వర్ధంతి

**తల్లాడ సెప్టెంబర్ 16: ప్రభాతవార్త**



మండల కేంద్రమైన తల్లాడ లో కే ఎస్ ఎం విద్యాసంస్థల అధినేత దివంగత కోటగిరి రంగారావు 15వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పలువురు నివాళులర్పించారు ఈ సందర్భంగా రంగారావు మెమోరియల్ టీచర్స్ డెవలప్మెంట్ సమ్మిట్ 2026 ఘనంగా నిర్వహించారు విద్యార్థులకు మానసిక ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో బాలభారతి ప్రీమియర్ లీగ్ క్రీడ పోటీ లు ప్రారంభించి క్రీడజ్యోతిని వెలిగించారు అలాగే ఏఐ సైన్స్ ప్రయోగాలు టిఎల్ఎం వంటి అంశాలపై అవగాహన కల్పించారు అనంతరం ఉపాధ్యాయులకు విందు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కొణతాల ఉమాశంకర్ సంక్రాంతి రవి బోడెపుడి కిరణ్ ఎంఈఓ ఎన్ దామోదర్ ప్రసాద్ కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ డైరెక్టర్ శ్రావణి కోటగిరి రాధా ప్రిన్సిపాల్ తాళ్లూరి రామారావు దారా విష్ణు మోహన్ రావుడి అజయ్ కుమార్ పి ఆర్ టి యు జిల్లా నాయకులు ఉంగరాల వెంకటేశ్వర్లు దగ్గుల కమలాకర్ రెడ్డి పాల్గొనగా కార్యక్రమానంతరం ఇటీవల విద్యా వ్యవస్థ పై జపాన్లో వారం రోజులు పాటు అధ్యయనం చేసి వచ్చిన ఎంఈఓ ఎన్ దామోదర ప్రసాద్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**అనామిలిస్, మ్యామింగ్ ఓటర్ల జాబితా వేగవంతం చేయాలి**

**కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి త్వరితగతిన జారీ చేయాలి**

**బిఎల్ఓలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలి**

**ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబరు 16:( ప్రభాతవార్త)

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ, డాక్యుమెంట్స్ అప్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక బస్ డిపో రోడ్, పాత డిఆర్డీఏ కార్యాలయ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న విధులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనామిలిస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బిఎల్ఓలు యాప్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రత్యక్షంగా హియరింగ్‌కు హాజరైన ఓటర్లతో ఎదురైన సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయి బిఎల్వోలకు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్వోలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలని, నోటీసులు అందుకున్న వారిలో ఏ, బి, సి కేటగిరీల వారీగా సంబంధిత ఓటర్లతో అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే తీసుకోవాలని, కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి మంజూరు చేసేలా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా తప్పులు లేని, పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ను జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశాక, నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. అవసరమైన వారికి కులధృవీకరణ పత్రాలు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిపై తప్పనిసరిగా సంబంధిత ఓటర్ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియను నిర్వహించాలని, విధులు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## రేగళ్ల తండా ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**వార్డెన్‌కు షోకాజ్**

కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16

లక్షీ ్మదేవిపల్లి మండలం రేగళ్ల తండాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత, చెత్త ఉండటాన్ని గమ నించి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకర వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ఎన్ సి సి కార్యాలయాన్ని పరిశీలించి విద్యార్థుల సంఖ్య, ఉత్తీర్ణత శాతం వివ రాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలుర వసతి గృహం, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసి నిల్వ సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్వో వాటర్ ప్లాంట్ పనిచేయకపోవడాన్ని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి సౌకర్యాలు, భోజనం, తాగునీటిపై ఆరా తీశారు. బుధ వారం మెనూ ప్రకారం చికెన్ ఇవ్వాల్సి ఉండగా భోజనంలో చికెన్ లేకపో వడాన్ని గమనించిన కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మెనూ అమ లులో నిరక్ష ్యంపై సంబంధిత వార్డెన్ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, ఎంపీడీ వో సుచిత్ర, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖలఅధికారులు పాల్గొన్నారు.



## రామయ్య అన్నదానానికి లక్ష విరాళం

**భక్తితో సమర్పించిన పాల్వంచ వాసి జరబన వెంకన్న చౌదరి**

భద్రాచలం కల్చరర్, ప్రభాతవార్త:

భద్రాద్రి రామయ్య సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం పాల్వంచ శ్రీనివాస కాలనీ కి చెందిన శ్రీ జరబన వెంకన్న చౌదరి స్వామి వారి అన్నదానం నిమిత్తం రూ.1,00,000 విరాళాన్ని సమర్పించారు. శ్రీ సీతారామ చంద్ర స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదం అందించడం మహత్తరమైన సేవగా భావించిన ఆయన, భక్తిశ్రద్ధలతో ఈ విరాళాన్ని అందజ ేశారు. 'అన్నదానం మహాదానం'..అనే సనాతన ధర్మస్ఫూర్తితోస్వామివారి సేవలో భాగస్వామ్యం కావడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. భద్రాద్రి రామయ్య కృపతో అన్న దాన కార్య క్రమం మరింత వైభవంగా కొనసా గాలని, మరెందరో భక్తులు సేవా కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని ఆలయ వర్గాలు ఆకాంక్షి ంచాయి.

## విపత్తుల వేళ తక్షణ స్పందనకు ఆపదమిత్రలు సిద్ధంగా ఉండాలి

**కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16

విపత్తులు సంభవించిన సమయంలో తక్షణమే స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో ఆపదమిత్రల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండలోని 6వ బెటాలియన్ టీఎస్ఎస్పీ ఆధ్వర్యంలో యువ ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి వరదలు, ఆకస్మిక వరదలు, పట్టణ ప్రాంతాల్లో నీటి ముంపు, అటవీ, పారిశ్రామిక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున స్థానికంగా శిక్షణ పొందిన యువత అందుబాటులో ఉండటం అవసరమన్నారు. అధికారిక బృందాలు చేరుకునేలోపు ఆపద మిత్రలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చన్నారు. విపత్తు నిర్వహణలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక అప్రమత్తత, సమయస్ఫూర్తి కీలకమని సూచించారు. 6వ బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ మాట్లాడుతూ విపత్తుల తొలి నిమిషాలు అత్యంత కీలకమని, శిక్షణలో బోట్ నిర్వహణ, తాళ్ల సహాయంతో రక్షణ, రాక్ క్లైంబింగ్, వివిధ ముడుల వినియోగం వంటి ప్రాక్టికల్ అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆపద మిత్రలకు కలెక్టర్ చేతుల మీదుగా శిక్షణ కిట్లను అందజేశారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఆపద మిత్రకు మూడేళ్ల పాటు రూ.5 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తామని అధికారులు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 416 మందికి శిక్షణ ఇవ్వనుండగా, తొలి విడతగా 120 మందికి సెప్టెంబర్ 16 నుంచి 22 వరకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాం డెంట్ శ్రీధర్ రాజా, అసిస్టెంట్ కమాండెంట్ మరియా దాస్, తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, పోలీసు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు, శిక్షకులు, ఆపదమిత్రలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించండి

**మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సిఎండి శ్రీదేవిని కలిసిన ఎమ్మెల్యే**



సత్తుపల్లి సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

సత్తుపల్లి మున్సి పాలి టీలోని వివిధ అభివృద్ధి పనులకు కావలసిన నిధులు కేటాయించాలని మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ సిఎండి శ్రీమతి టీకే శ్రీదేవి ఐఏఎస్ ను, తెలంగాణ గవర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టియాన చౌటు ను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయిదయానంద్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని సెక్రటేరియట్లో సిఎండి శ్రీదేవి సెక్రెటరీ అఫ్ గవర్నమెంట్ డాక్టర్ క్రిస్టియన్ చౌటు ను కలుసుకొని సత్తుపల్లి మున్సి పాలిటీలో ప్రజలకు అవసరమైన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి, వాటికి అవసరమైన నిధులు కేటాయించి మున్సి పాలిటీ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందలిఖితపూర్వకంగా వారికి వినతి పత్రం అందించారు. సిఎండి, సెక్రెటరీ, లు ఎమ్మెల్యే ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి పరిశీలించి కావలసిన నిధులు విడుదల చేస్తామని ఎమ్మెల్యేకి వారు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా ఉన్నారు.

## ఏడాది కూడా గడవకముందే సిసి రోడ్డు దుస్థితి

**నాణ్యతపై కార్మికుల ఆందోళన**



రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16

ప్రమాద నివారణ కోసం నిర్మించిన అప్రోచ్ రోడ్డు ఏడాది కూడా గడవకముందే అధ్వాన్నంగా మారింది. సిసి రోడ్డుపై కంకర బయటకు వచ్చి చిన్నపాటి వర్షానికి నీరు నిలిచి చెరువులను తలపిస్తుండటంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ పనుల నాణ్యతపై అధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ప్రగతి మైదానం వద్ద విజయవాడభద్రాచలం జాతీయ రహదారి కలుస్తుంది. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతుండటంతో ప్రమాద నివారణకు అప్రోచ్ రోడ్డు నిర్మాణమే పరిష్కారమని పోలీసులు, సింగరేణి అధికారులు నిర్ణయించారు. అప్పటి ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశాల మేరకు సుమారు రూ.12 లక్షల వ్యయంతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టారు. గత ఏడాది అక్టోబర్ లో పనులు పూర్తయ్యాయి. అయితే ఏడాది కూడా పూర్తికాకముందే రోడ్డు దెబ్బతినడం పలు అనుమానాలకు తావిస్తోంది. నీరు నిలిచిపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయని కార్మికులు చెబుతున్నారు. నిర్మాణ సమయంలో సంబంధిత సివిల్ అధికారులు తగిన స్థాయిలో పర్యవేక్షి ంచి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అభిప్రాయపడుతున్నారు. సిమెంట్, కంకర, ఇసుక నిబంధనల ప్రకారం వినియోగించారా లేదా అనే అంశంపై పరిశీలన జరపాలని కోరుతున్నారు.

# గురుకుల విద్యార్థులకు క్రమశిక్షణే విజయానికి పునాది.

## తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ముజాహిద్దీన్ ఖాన్ సందర్శన.

*ఏన్కూరు, సెప్టెంబర్ 16, ప్రభాత వార్త :*

తెలంగాణ గురుకుల విద్యార్థులకు క్రమ శిక్షణే విజయానికి పునాది అని..మండల ప్రత్యేక అధికారి ఎం.డి ముజా హిద్దీన్ ఖాన్ అన్నారు.మండల కేంద్రమైన ఏన్కూరులోని తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయాన్ని మం డల ప్రత్యేక అధికారి ఎండీ ముజాహిద్దీన్ ఖాన్ తో పాటు ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ,మండల విద్యాశాఖ అధికారి వా స విదేవి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు..గ్రంథాలయం..డార్మెంటరీ..భో జనశాల..వంటగదులను పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు..విద్యాబోధన..వసతి..భోజన ఏ ర్పాట్లపై సంబంధిత సిబ్బందిని ఆయన అడిగి తెలుసుకున్నారు..ఉపాధ్యాయులు టీఎల్ఎం (టీచింగ్ లెర్నింగ్ మె టీరియల్)ను వినియోగిస్తూ విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.వి ద్యార్థు లకు పాఠ్య అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా బోధించడంతో పాటు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకతను పెంపొందించేలా బోధన సాగించాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.

**లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలి :**

ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి ముజాహిద్దీన్ ఖాన్ మాట్లాడుతూ..విద్యార్థి దశ అనేది జీవితానికి పునా ది వేసుకునే కీలకమైన సమయమని ఆయన అన్నారు.చిన్ననాటి నుంచే క్రమశిక్షణ..సమయపాలన..పట్టుదల.. నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు.విద్యార్థులు తమకు ఇష్టమైన రంగంలో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని..దానిని సాధించేవరకు నిరంతరం శ్రమించాలని ఆయన కోరారు.చదువు కేవలం మార్కు ల కోసం కాకుండా..జ్ఞానం..వ్యక్తిత్వ వికాసం కోసం..ఉండాలని ఆయన సూచించారు.ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని..సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని విద్యార్థులకు ఆయన తెలిపారు.పుస్తక పఠ నాన్ని అలవర్చుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పొందించుకోవచ్చుని..గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ చదువు పై ప్రత్యేక దృష్టి పెట్టాలని..విద్యతో పాటు క్రీడలు..సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆయన అన్నారు.శా రీరక ఆరోగ్యము..మానసిక ఉల్లాసం..విద్యార్థుల అభివృద్ధికి ఎంతో అవసరం అని ఆయన పేర్కొన్నారు.తల్లిదండ్రు లు..ఉపాధ్యాయులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి విద్యార్థి బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు.గురుకుల విద్యాలయాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా..వసతి..సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు.భవిష్య త్తులో ఉన్నత స్థానాలకు చేరినప్పటికీ తమకు విద్యను అందించిన పాఠశాలను..ఉపాధ్యాయులను మరవకూడ దని ఆయన సూచించారు.విద్యార్థులతో కొద్దిసేపు ముజాహిద్దీన్ ఖాన్ ముచ్చటించి వారి చదువులు..ఆసక్తులు.. భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ సమస్యలను..అవసరాలను ఆయన దృష్టికి తీసు కెళ్లారు.చిన్ననాటి నుంచే క్రమశిక్షణ..పట్టుదల..నైతిక విలువలను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూ చించారు.జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం శ్రమించాలని..చదువుతో పాటు మంచి నడ వడికను అలవర్చుకోవాలని ఆయన కోరారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యం..పరిశుభ్రత పోషకాహారం..సురక్షి తమైన వసతి వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు ఆయన సూ చిం చారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థుల అవసరాలపై ఎప్పటికప్పుడు దృష్టి సారిం చాలని ఆయన పేర్కొన్నారు.

**మౌలిక వసతుల కల్పనకు కృషి :**

పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులను పరిశీలించిన అనంతరం వాటి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు..ఉపాధ్యాయులు సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. అనంతరం వి ద్యార్థులతో కలిసి సహా సహా పంక్తి భోజనం ఆయన చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ,మండల వి ద్యాశాఖ అధికారి వాసవిదేవి,పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు,ఏటీపీ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.



## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని విమర్శించటం బిఆర్ఎస్ కు తగదు

**నిరాధార ఆరోపణలు విడనాడాలి**

**ప్రజా పాలన అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీ ఆరోపణలు**

**కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి**

*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త :*



ప్రజా నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నవి కేవలం నిరాధార ఆరోపణలని కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి బుధవారం అన్నారు.ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తూ కేవలం1 రూపాయి జీతం తీసుకుంటున్న గొప్ప నాయకులు పొంగులేటి పై నిరాధార ఆరోపణలు చేయ డం బిఆర్ఎస్ పార్టీకే చెల్లిందని అన్నారు.కోట్ల రూపాయల జీతం తీసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఫాంహౌస్ లో జీవితం గడపుతున్న కేసిఆర్ కు పొంగులేటి గారికి పోలిక ఎక్కడ వుంది అన్నారు.కేసిఆర్ హయంలో తీసుకువచ్చిన ధరణి అంతా లోపభూయిష్టం, ధరణి తీసుకువచ్చి ప్రజల ఆస్థులకు రక్షణ లేకుండా చేసారని పేర్కొన్నారు.ధరణి స్థానంలో భూ భారతి తీసుకువచ్చి ప్రజల ఆస్తుల రక్షణే ప్రధాన భాధ్యత పనిచేస్తున్న పొంగులేటి పై బిఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు.22ఏ ఈ రోజు కొత్తగా ప్రజా ప్రభుత్వంలో తిసుకువచ్చినది కాదని బిఆర్ఎస్ నేతలు గుర్తుంచుకోవాలని ఇది వారి హయం నుండే కొనసాగుతావున్నది,దానిని సవరణ చేసేందుకు పొంగులేటి నిర్వరమంగా, నిరంతరయంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజల దేవాలయం అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా మాక్ అసెంబ్లి పేరుతో వారికి వారే సభ నిర్వహించుకోవడం, తెలంగాణ ప్రజల అశయాలు,అకాంక్షలను దెబ్బతిసే విధంగా ఉన్నందున్న ఆ విషయం పై ప్రభుత్వం,స్పికర్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో ఆరు గ్యారెంటిలు ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం అని,పేదవాడికి అవసరమైన ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు,సన్నబియ్యం, మహిళ సంఘాలకు వడ్డీలేని ఋణాలు, మహిళ సంఘాలకు బస్సులు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు,మహిళలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వంలో పునాది వేసాం అన్నారు.కులాల పేరిట విభజించి లోన్లు ఇస్తా అని చెప్పి గత పదేళ్ళు ప్రజలను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది, కెసిఆర్ దని ఆయన అన్నారు.బిఆర్ఎస్ నాయకులు ఎన్ని చేసిన ప్రజలు నమ్మే పరిస్థిలో లేరు అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని గోపిరెడ్డి కోరారు.

## తెలంగాణ విలీన దినోత్సవం ను విజయవంతం చేయండి

**కామేపల్లి పతాకావిష్కరణ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంతా పాల్గొనాలి**

**మండల పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు**

*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన కామేపల్లి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గురువారం ఉదయం 9.30 గంటలకు తెలంగాణ విలీన దినోత్స వాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా చేస్తున్న పతాకావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మృతి చెందిన రైతు కుటుంబాలకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కులు అందజేసిన సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం

*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

కామేపల్లి డీసీసీ బ్యాంకులో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో



మృతి చెందిన రైతు కుటుంబాలకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూ రెన్స్ చెక్కులను సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం అం దజేశారు.సొసైటీ సభ్యులైన రైతులు కీసర రమణా రెడ్డి,ముక్తి సాంబశివరావు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు కీసర స్వప్న,తాటి జ్యోతి లకు ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూ రెన్స్ కింద ఒకొక్కరికి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ,బ్రాంచ్ మేనేజర్ రామస్వామి,సిబ్బంది పాల్గొన్నారు.

## నేటితో క్వాలిఫై ముగింపు.. రేపటి నుంచి టెన్నిస్ అసలు సమరం

*పాల్వంచ,సెప్టెంబర్ 16,ప్రభాత వార్త:*

పాల్వంచ-కొత్తగూడెం జంట నగరాల వేదికగా నిర్వహిస్తున్న ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ టోర్నమెంట్‌లో క్వాలిఫైయింగ్ మ్యాచ్‌లు నేటితో ముగియనున్నాయి.రేపటి నుంచి ప్రధాన డ్రా పోటీలు ప్రారంభం కానుండటంతో క్రీడాకారులు,క్రీడాభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సీనియర్ టెన్నిస్ క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఉత్కంఠభరిత పోటీలతో ఆకట్టుకుంటున్నారు.వయసు కేవలం సంఖ్య మాత్రమేనని నిరూపిస్తూ ఉత్సాహంగా బరిలోకి దిగుతున్న క్రీడాకారుల ఆటతీరు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తోంది.జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడాకారుల పోటీలను ప్రత్యక్షంగా వీక్షి ంచే అరుదైన అవకాశాన్ని జిల్లా ప్రజలు,క్రీడాభిమానులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.దేశవ్యాప్తంగా క్రీడాకారులను పాల్వంచ-కొత్తగూడెం వేదికకు తీసుకురావడంలో శ్యామల గోపాలన్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్




చైర్మన్ ఎన్.సురేష్ రెడ్డి (ఎన్ఎస్ఆర్) అందించిన సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాల్వంచలో మూడు,కొత్తగూడెంలో ఒక వేదికపై మ్యాచ్‌లు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు పలు బృందాలుగా ఏర్పడి సమన్వయంతో పనిచేస్తున్నారు.నేటితో క్వాలిఫైయింగ్ పోటీలు ముగియగా,రేపటి నుంచి ప్రధాన పోటీలు ప్రారంభం కానుండటంతో టోర్నమెంట్ మరింత ఆసక్తికరంగా మారనుంది.

## మైదానంలో మిన్నంటిన క్రీడా జోష్..

**వాలీబాల్, బాస్కెట్‌బాల్‌లో హోరాహోరీ**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*

ప్రకాశం స్టేడియంలో బుధవారం వాలీబాల్, బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. 2026-27 వార్షిక సంవత్సరానికి వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం, సత్తుపల్లి ఏరియాల సంయుక్త నిర్వహణలో పోటీలు నిర్వహించారు. మైదానంలో క్రీడాకారుల ఉత్సాహం, పోటీతత్వం ఆకట్టుకుంది. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణను పెంపొందిస్తాయని నాయకులు పేర్కొన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు సూచించారు. ప్రాంతీయ, కంపెనీ, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి ఏరియాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో డీవైపీఎం జి.హరీష్, కత్తర్ల రాములు, ఎం.డి. రజాక్, సముద్రాల సుధాకర్, కే.కోటేశ్వరరావు, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సందబోయిన శ్రీనివాస్, జనరల్ కెప్టెన్ రాజశేఖర్, యూనియన్ ప్రతినిధులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులు పార్టీని నమ్ముకున్న వారికే ఇవ్వాలి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)

నామినేటెడ్ పోస్టుల భర్తీలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న కరుడుగట్టిన కాంగ్రెస్ వాదులకు ఇవ్వాలని దుమ్ముగూడెం మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు మండల పరిధిలోని లక్ష్మీ ్మనగరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీకి కష్టకాలం వచ్చినప్పుడు అధికారం లేనప్పుడు పార్టీ జెండాను వదలకుండా సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని కుటుంబాలను సైతం పక్కన పెట్టి గ్రామ గ్రామాన తిరిగి పార్టీని బతికించిన సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ మండలంలో ఎంతో మంది ఉన్నారని గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికార పార్టీ ఒత్తిళ్లను కేసులను బెదిరింపులను సైతం ఎదుర్కొని పార్టీ కోసం నిలబడిన వారి త్యాగాలు



వెలకట్టలేనివని వారు గుర్తు చేశారు అలాంటి వారిలో చాలా మంది జీవిత కాలాన్ని పార్టీకే అంకితం చేసి ఎటువంటి పదవి ఆశించకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకుని పనిచేసిన నిఖార్సయిన కార్యకర్తలు ఉన్నారని తెలిపారుఅలాంటి నిజమైన కార్యకర్తలను పక్కన పెట్టి ఎన్నికల తర్వాత అధికారం పదవుల కోసం ఇతర పార్టీల నుండి కొత్తగా వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇస్తే ఇన్నేళ్లుగా పార్టీని నమ్ముకున్న సీనియర్ల మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటాయని వారు నిరుత్సాహంతో అసహనంతో పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఇది మండలంలో పార్టీ భవిష్యత్తుకు బలోపేతానికి తీవ్ర నష్టం చేకూరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు నామినేటెడ్ పదవుల భర్తీలో పలుకుబడి కాకుండా సీనియారిటీ త్యాగం పార్టీ పట్ల నిబద్ధతనే ప్రామాణికంగా తీసుకోవాలని కార్యకర్తల త్యాగాలను గౌరవించి వారికి భరోసా కల్పించే విధంగా వారిలో నమ్మకం ధైర్యం నింపే విధంగా పార్టీ నిర్ణయం ఉండాలని దుమ్ముగూడెం మండలంలోని నిజమైన సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు న్యాయం చేయాలని పార్టీ అధిష్టానాన్ని జిల్లా నాయకత్వాన్ని కోరుతున్నామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కేసీఆర్ హయాంలో సి ఎం ఆర్ ఎఫ్ ఆపద్బాంధవుడు

**తెలంగాణ భవన్‌లో 72 మంది లబ్ధిదారులకు ..15,48,500 చెక్కుల అందజేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**

ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 16(ప్రభాత వార్త )

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికొదిలేసిందని, పేదల ప్రాణాలు నిలిపే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులకు సైతం పరిమితులు (సీలింగ్) విధించి తీవ్ర అన్యాయం చేస్తోందని ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపడ్డారు.

ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్ (జిల్లా బిఆర్ఎస్ కార్యాలయం)లో నిర్వహించిన కార్యక్రమంలో తన సిఫారసుతో మంజూరైన రూ. 15,48,500 విలువ చేసే 72 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో ఏటా ప్రభుత్వ బడ్జెట్ నుంచి రూ. 2,000 కోట్లను కేటాయించి,



ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేదలకు రూ. 2 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు ఎల్ ఓ సి లు, చెక్కులు అందించి ప్రాణాలు నిలబెట్టారని గుర్తుచేశారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్‌పై సీలింగ్ పెట్టి తీవ్ర కోతలు విధిస్తోందని, చివరకు అధికార పార్టీ ఎమ్మెల్యేలే సీఎం కార్యాలయానికి వెళ్లి దరఖాస్తులు సమర్పించలేక నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో ఇంట్లో కూర్చుని ఎరువుల బస్తాలు తెచ్చుకునే పరిస్థితి ఉండగా, నేడు యాప్‌లు, ఓటీపీల పేరిట రైతులను రోడ్లపై నిలబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్, ఎరువులు ఇవ్వలేకనే మోటార్లను ఆన్ చేయకుండా ప్రాజెక్టుల నీటిని విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళలకు తులం బంగారం, రైతులకు రూ. 15 వేల భరోసా, యువతకు ఏటా 2 లక్షల ఉద్యోగాలంటూ అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. గ్రామాల్లో పంచాయతీలకు నిధులు లేక కనీసం బ్లీచింగ్ చల్లించే పరిస్థితి కూడా కరువైందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా తన పదవీకాలం ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజలకు, పేదలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సహాయాన్ని అందిస్తానని తాతా మధుసూదన్ స్పష్టం చేశారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి, సంక్షేమం మళ్లీ గాడిన పడాలంటే కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ముదిగొండ మండల అధ్యక్షులు లక్ష్మారెడ్డి, చింతకాని పార్టీ కార్యదర్శి వెంకట రామారావు, ఖమ్మం రూరల్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పేరం వెంకటేశ్వర్లు, నాయకులు పోట్ల ప్రసాద్, లగడపాటి శ్రీనివాస్ రావు, నరేందర్, వెంకట్రావు, రఫీ, బలుసు మురళి కృష్ణ, చలపతిరావు, శ్రీనులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతిఒక్క ఓటరు తుది ఓటరు జాబితాలో స్థానం పొందాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 16: (ప్రభాతవార్త)

అర్హులైన ప్రతిఒక్క ఓటరు తుది జాబితాలో స్థానం పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సవరించిన షెడ్యూల్, క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ, పరిష్కార ప్రక్రియపై ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు వ్యవధి ఆగస్టు 17 నుండి నుండి అక్టోబర్ 7 వరకు ఉందన్నారు. నోటీసుల డిస్పోజల్, అపీళ్ల పరిష్కారానికి నవంబర్ 5 వరకు గడువు ఉండి, తుది ఓటరు జాబితాను నవంబర్ 9న ప్రచురించనున్నట్లు తెలిపారు. నూతనంగా ఓటరు నమోదు కోసం ఫారమ్ 6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ కాపీని తప్పనిసరిగా జతచేయాలని కలెక్టర్ తెలిపారు. ఫిజికల్ హియరింగ్ సమయంలో దరఖాస్తుదారులతో పాటు వారి తల్లిదండ్రులు కూడా హాజరుకావాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో మొత్తం 1,75,841 నోటీసులకు గాను ఇప్పటివరకు 1,60,623 నోటీసుల పంపిణీ చేసి, 91.34 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. ఇప్పటివరకు 81,446 మందికి విచారణ పూర్తి చేసి, దరఖాస్తులను దరఖాస్తులు పరిష్కరించామన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో దాదాపు 12,000 నోటీసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం నగర పరిధిలో ఆన్‌లైన్ ద్వారా ఎన్యుమరేషన్ ఫారమ్‌లు సమర్పించిన పట్టణ ఓటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల దాదాపు 9,000 నుండి 12,000 వరకు నోటీసుల పంపిణీకి ఇబ్బంది ఎదురవుతోందన్నారు. నోటీసుల పంపిణీ, విచారణ ప్రక్రియ విజయవంతం కావడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు క్రియాశీలకంగా పాల్గొని సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పట్టణ ప్రాంతాల్లో సర్వే నిర్వహించినప్పుడు మెజారిటీ ప్రజలు పదవ తరగతి సర్టిఫికేట్లను ఆధారాలుగా చూపుతుండగా, గ్రామీణ ప్రాంతాల్లో కుల ధృవీకరణ పత్రాలపై ఎక్కువగా ఆధారపడుతున్నారని కలెక్టర్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాల జారీపై అధికారులకు ఆదేశాలిచ్చామని అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఓటరుకు జాబితాలో చోటు కల్పిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్డీసి సదానందం, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి వేల్పుల రామయ్య, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బి. వేణుగోపాల్, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 16)



ప్రభుత్వ జూనియర్ కళాశాల దుమ్ముగూడెంలో ఎన్ఎస్ఎస్ దుమ్ముగూడెం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో పోలీస్ అక్క మై చాయిస్ ఫౌండేషన్ భరోసా సెంటర్ వారు బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి దుమ్ముగూడెం ఎస్ ఐ జగన్మోహనాచారి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఇటీవల కాలంలో మత్తు పదార్థాలకు గంజాయికి బాగా అలవాటు అవుతున్నారని అటువంటివి అలవాటు చేసుకోకూడదని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను ఉదాహరణలతో వివరించారు విద్యార్థులు చదువు మీద దృష్టి పెట్టాలని సూచించారు మీకు తెలిసిన వారు కానీ మీ ఊర్లో కానీ ఒకవేళ ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసైతే భద్రాచలం నందు డి ఎడిషన్ సెంటర్ ఉన్నదని అక్కడ ఒక నెల చెడు వ్యసనాలను నిర్మూలించడానికి కౌన్సిలింగ్ ఆయన తెలిపారు అదేవిధంగా హెల్మెట్ వాడకం వలన కలిగే ప్రయోజనాలను గురించి వివరించారు మీ గ్రామాల్లో ద్విచక్ర వాహనం నడుపుతున్న వారికి అందరూ విధిగా హెల్మెట్ ధరించాలని తెలియజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మై ఛాయిస్ ఫౌండేషన్ నుంచి కోఆర్డినేటర్ సింధు విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు అక్రమ రవాణా గురించి ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలను తెలియజేశారు ఇంస్టాగ్రాములు ఫేస్ బుక్ వంటి వాటి వలన కలిగే నష్టాలను వివరించారు భరోసా టీం నుండి సంధ్యారాణి విద్యార్థులకు ఫోక్సో చట్టం గురించి వివరించారు భరోసా సెంటర్ నందు కల్పించే సదుపాయాలను గురించి వివరించారు భరోసా సెంటర్ కు వచ్చే కేసుల గురించి విద్యార్థులకు వివరంగా తెలిపారు పోలీస్ అక్క శ్రీ లక్ష్మీ ్మ విద్యార్థులకు ఈవ్ టీజింగ్ గురించి చెబుతూ విద్యార్థులకు ఏ విధమైన ఇబ్బంది కలిగినా పోలీసుల దృష్టికి తెలియజేయాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి భరోసా సెంటర్ ఏఎన్ఎం సంధ్యారాణి రమాదేవి స్టూడెంట్ కౌన్సిలర్ కెపిడి వరరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లెల శ్రీనివాస్ రావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు ఘన నివాళి

సారపాక, ప్రభాతవార్త:




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాల సందర్భంగా సారపాక లోని ప్రతిభవన్‌లో సీపీఐ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1946–1951 మధ్య సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అక్రమ వసూళ్లు, అణచివేతకు వ్యతిరేకంగా సాగిన చారిత్రక ఉద్యమమని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ, రైతు సంఘాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతులను సంఘటితం చేసి వెట్టిచాకిరీ నిర్మూలన, భూమి సమస్య, రైతుల హక్కుల కోసం ఉద్యమాన్ని నిర్మించాయని పేర్కొన్నారు. ఈ పోరాటంలో మహిళలు కూడా గణనీయంగా పాల్గొన్నారని, వేలాది గ్రామాల్లో ప్రజా సంఘాలు ఏర్పడి భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాయని తెలిపారు. రజాకార్లు, పోలీసుల అణచివేతకు వ్యతిరేకంగా రైతాంగం ప్రతిఘటన కొనసాగించిందన్నారు. 1948లో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన అనంతరం కూడా కొంతకాలం రైతాంగ పోరాటం కొనసాగిందని వివరించారు. రైతాంగ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, రైతుల హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పేరాల శ్రీనివాసరావు, సిద్దారపు సుబ్బారెడ్డి, వి.వి.బి.చారి, పాండవుల బిక్షం, బర్ల వెంకటేశ్వర్లు, గుగులోతు బీమా, ఏఐటీయూసీ నాయకులు ఎండి షాజీద్, జహీర్, వెంకట్‌రెడ్డి, వేణు, వహీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**

**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చాలి.**

**మండలానికి ఒక సాండ్ బజార్ ఏర్పాటుచేయాల**

**రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 16:( ప్రభాతవార్త)

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహసీల్దార్ లు, హౌజింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారుల ఎంపిక పై అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాని కి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి



చేకూర్చాలని అన్నారు. లబ్ధిదారుల క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన లబ్ధిదారుల పేర్లను అధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి, అర్హతలను ధృవీకరించిన తర్వాతే ఆన్‌లైన్ మోడ్‌లో అప్రూవల్స్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అర్హత కలిగి, స్వంత స్థలం ఉన్నవారికి నేరుగా గెజిటెడ్ అధికారులు పరిశీలించి, ఎంపీడీఓ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపిన వెంటనే మంజూరు ఇవ్వబడుతుంది అని అన్నారు. అర్హత ఉండి, ఇల్లు నిర్మించుకోవడానికి స్థలం లేనివారు, గతంలో ఇల్లు మంజూరైన వారు, ఫోర్ వీలర్ ఉన్నవారు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు లేదా సాంకేతిక లోపాల వల్ల ఇనెలిజిబుల్ జాబితాలోకి వెళ్లినవారు తదితర విచారణల్లో పొరపాట్లు జరగొద్దన్నారు. గతంలో తప్పుడు సమాచారం లేదా సర్వే లోపాల వల్ల అర్హులైన పేదలు ఎల్ 3 జాబితాలోకి వెళ్లడం జరిగిందని, ఈసారి అటువంటి తప్పిదాలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎం పీ డీ ఓ లు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి 100 శాతం ఆన్‌లైన్ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా అధికారులు పూర్తి పట్టుతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు.ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు కావలసిన ఇసుక అవసరాలను అంచనా వేసి డేటా సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు. పంచాయతీకి సమీపంలో ఉన్న ఉచిత ఇసుక లభ్యత స్థలాలను రెవెన్యూ, నీటిపారుదల, ఫారెస్ట్ శాఖల పరిధిలోనివి గుర్తించి వివరాలు అందించాలన్నారు. ఇసుక కొరత ఉన్న మండలాల్లో గోదావరి లేదా ఇతర ప్రధాన వనరుల నుండి ఇసుకను తెచ్చి నిల్వ చేయడానికి ప్రతి మండలానికి ఒక ఇసుక బజార్ స్థలాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, ఏ దశలోనూ నిరక్ష్యాన్లికి తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, శిక్షణ సహాయ కలెక్టర్ పారస్ కుమార్, హౌజింగ్ పీ.డీ భూక్యా శ్రీనివాస్, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా నిరసన దీక్ష

**పోలీసుల అక్రమ అరెస్టులను ఆపాలి**

**సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్**

సెప్టెంబర్ 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడం పాలకుల బాధ్యత, హైదరాబాద్ రాజధాని నగరానికొచ్చి తమ గోడు వెళ్ళబోసుకోనివ్వరని, నువ్వు ఆశా వర్కర్ వా.? అంగన్వాడీవా ! అని ప్రశిస్తూ అర్ధరాత్రి సైతం బస్సు ల్లో నుండి దింపేస్తున్నారు. నాయకులను ఇండ్ల వద్దే ముందు రోజు రాత్రే అరెస్టులు చేస్తున్నారు. ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరితే, నిరసన వ్యక్తం చేస్తే, అనుమతులు తీసుకొని ధర్నాలు, చేస్తే వాటిని ఉక్కుపాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తుందని నిరంతరం ప్రజాస్వామ్యం గురించి చెప్పే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కార్మిక ఉద్యమాలను ఇలా అక్రమ అరెస్టులు, పోలీస్ నిర్బంధం ద్వారా అణచివేస్తున్నారని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ప్రశ్నించారు

బుధవారం హనుమకొండలోని ఏకశిలా పార్క్ వద్ద ప్రభుత్వ నిర్బంధాన్ని నిరసిస్తూ ఒకరోజు నిరసన నిరసన దీక్షను సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అధ్యక్షతన జరిగింది.

ఈ దీక్షను ప్రారంభించి రాగుల రమేష్ మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర నాయకులను సైతం తెల్లవారి ఝూము నుండే వేటాడారు. బహుశా రానున్న రోజులకు ఇది సంకేతం కావచ్చు."ఇందిరమ్మ రాజ్యంలో" జరిగింది ఇదేనా ! ఆయన ముఖ్యమంత్రిని




ప్రశ్నించారు,ధర్నా చౌక్‌ఖికు మళ్ళీ ఎసరొచ్చింది 199495 వరకు కార్మికులు సెక్రటేరియట్

ముందున్న ట్రాఫిక్ ఐలాండ్లలో ధర్నాలు చేసుకున్నారు.' చంద్రబాబు బాబు " దెబ్బకు ధర్నాలు ఇందిరా పార్కు చేరాయి. క్రమంగా ఇందిరాపార్క్ ధర్నా చౌక్ గా మారింది. కేసీఆర్ సర్కార్ దాన్ని రద్దు చేసి అభాసుపాలైందిని ప్రజా ఉద్యమంతో పాటు ఆ తర్వాత హైకోర్టు మొట్టికాయలు వేయడంతో ధర్నా చౌక్ పునరుద్ధరించబడింది. కాని ఇప్పుడు రేవంత్ సర్కార్ ధర్నా చౌక్లో అప్రకటిత ఖినిషేధంఖి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్బంధానికి వ్యతిరేకంగా రాబోవు కాలంలో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

**సిఐటియు హనుమకొండ వరంగల్ జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య, ఎండి బషీర్ మాట్లాడుతూ**

గత కొంతకాలంగా నాయకుల గృహ నిర్బంధాలకే పరిమితమైన నిర్భంధం ఇప్పుడు ప్రశ్నించే, పోరాడే కొన్ని సంఘాలపై వేట సాగుతోందని ఈ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ముందే నోరు తెర్చుకున్న రాక్షసిలా పోలీసు వ్యాన్ నిలిపి ఉంచారు. అమెరికాలో ప్రదర్శనకారులు వైట్ హౌజ్, ఐ.ఎమ్.ఎఫ్, ప్రపంచ బ్యాంక్ కార్యాలయాల ముందు ప్రదర్శనలు చేస్తారు. కేరళలో సెక్రటేరియట్ ముందున్న ఫెన్సి ంగ్కి బ్యానర్లు కడ్తారు. (ఎల్.డి.ఎఫ్ అధికారంలో ఉన్నా, యుడిఎఫ్ అధికారంలో ఉన్నా) ఢిల్లీ నడిబొడ్డునున్న జంతర్ మంతర్ వద్దే అన్నా హజారే నుండి సోనమ్ వాంగ్చుక్ వరకూ, వామపక్ష పార్టీలతో పాటు ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నుండి మొన్నటి సీజేపి వరకు అక్కడే ఆందోళనలు జరిగాయి. మరి తెలంగాణ రాష్ట్రంలో కార్మిక ప్రజా ఉద్యమాలపై ఎందుకు ఇంతనిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని వారు ప్రశ్నించారు ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు ఎవరికైనా ఉందని వాటిని పోలీసు నిర్బంధం ద్వారా అనిచివేస్తే ఉద్యమాలు లేస్తాయని వారు హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో సిఐటియు వరంగల్ హనుమకొండ జిల్లా నాయకులు, బి మహేష్ జె సుధాకర్ ఎన్ రజిత మంద మల్లేశం, కారు ఉపేందర్, జన్ను ప్రకాష్, ఎండి మహబూబ్ పాష, జలగం కుమార్, దాసరి నరేష్, మమత, బిక్షపతి, లీల, పుతిలి, అనిల్, రేణుక, లతోపాటు కార్మికులు పాల్గొన్నారు

# ఎలుకల మందు తాగి బాలిక ఆత్మహత్య

**సమగ్ర దర్యాప్తు చేయాలంటున్న మహిళా సంఘాలు**

ఖమ్మం అర్బన్ , సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త )

ఖమ్మం నగరంలోని టేకులపల్లి కె సి ఆర్ టవర్స్ ఓ మైనర్ బాలికపై సంబంధించిన విషాద ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికుల సమాచారం ప్రకారం.. సుమారు వారం రోజుల క్రితం ఓ బ్లాక్ లో ఉన్న సదరు బాలిక ను అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడు అఘాయిత్యానికి పాల్పడ్డారనే ఆరోపణలు సంచలనంగా మారింది. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన బాలిక ఎలుకల మందు సేవించి ఆత్మహత్యాత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనంతరం కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. అక్కడ చికిత్స పొందుతున్న బాలిక బుధవారం ఉదయం మృతి చెందిన ఘటన తో కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొంది. బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారనే యువకుడు పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం. ఇదే అంశంపై హవేలీ సీఐ భాను ప్రకాష్ ను వివరణ కోరగా కుటుంబీకులు ఓ యువకుడు పై ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేశారని సమగ్ర విచారణ జరిపిన అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. అయితే ఈ ఘటన పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని సీపీఎం, మహిళా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, బాధ్యులెవరన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. యువతి మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కూల్చివేతలే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా: పువ్వాడ

**శ్రీనివాస్ నగర్ బాధితులకు మాజీ మంత్రి పువ్వాడ మద్దతు**

ఖమ్మం అర్బన్, సెక్టెంబర్ 16(ప్రభాత వార్త )



కాంగ్రెస్ ప్రభుత్వానికి విధ్వంసం,కూల్చివేతలు తప్ప మరో ఎజెండా కనిపించడం లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులకు ఆయన మద్దతు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం కొత్తగా నిర్మించిన ఇళ్ల కంటే, వివిధ కారణాలతో కూల్చివేసిన ఇళ్లే ఎక్కువగా ఉన్నాయని పువ్వాడ ఆందోళన వ్యక్తం చేశారు. వికాసం, అభివృద్ధి చేపట్టడం చేతకాని ప్రభుత్వం విధ్వంసానికి పాల్పడుతోందని మండిపడ్డారు.పేదల ఇళ్లను కూల్చివేసి వారి జీవనోపాధిపై ప్రభావం చూపడం సరికాదని, పేదల పొట్ట కొట్టే చర్యలను ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇళ్ల కూల్చివేత ఆలోచనను వెంటనే విరమించుకోవాలని కోరారు.తాను మంత్రిగా ఉన్న సమయంలో ఖమ్మం నగరంలో అనేక మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంతో పాటు, పేదలకు గృహ వసతి కల్పించేందుకు చర్యలు చేపట్టామని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడం తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి నిదర్శనమైతే, ఇప్పుడు పేదల ఇళ్లు కూల్చివేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మిగిలిన ఘనతగా మారిందని ఆయన విమర్శించారు.

## ఆదిదేవుడి ఆశీస్సులతో విఘ్నాలను అధిగమించాలి

**వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడుడాక్టర్ నాగబండి విద్యాసాగర్**

పరకాల సెప్టెంబర్ 16 (ప్రభాత వార్త )

ఆదిదేవుడిగా భక్తుల నీరాజనాలు అందుకునే వినాయుడి ఆశీస్సు లతో విఘ్నాలను అధిగమించుదామని ఇందుకోసం భక్తిశ్ర ద్ధలతో పూజలు నిర్వహించుకుందామని పట్టణ వినాయక ఉత్స వ సమితి అధ్యక్షుడుడాక్టర్ నాగబండి విద్యాసాగర్ పిలుపునిచ్చారు.పరకాల పట్టణంలో గత 20 సంవత్స ర లుగా శివాజి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యుత్ ఫీజ్ ఆఫ్ కాల్ వద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రి ఉత్స వాలలో భాగంగా బుధవారం శివాజీ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆర్ పి జయంత్ లాల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతోపాటు సేవా దృక్పథం అలవడుతుందని గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. అన్నదాతలు సూర రిషితరవి, శివాజీ, యువసేన నాయకులు కిరణ్ ,విజయ్ ,రవి ,తిరుపతి,రాజేష్ ,అఫ్రోజ్ ,నాగరాజు ,కాసిం ,వంశీ ,రాజు ,ఆనంద్,అర్జున్ ,జిల్లెల్లరాజకుమార్ ,వినోద్ ,తదితరులు పాల్గొన్నారు.